జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజాజ్యోతి

NIZAMABAD EDITION

ప్రతి అక్షరం ప్రజల కోసం

నిజామాబాద్ 14 శనివారం, నవంబర్ 2026 సంపుటి:16 సంచిక :282 వెల:రూ.1/- పేజీలు : 08

RNI No. TELTEL/2010/35558



Published from NIZAMABAD, WARANGAL, RANGAREDDY, KAMMAM, NALAGONDA http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

ఆశవర్కర్లకు 18 వేల వేతనం చెల్లించాలి

- సిఐటియు ఆధ్వర్యంలో ఎమ్మెల్యేలకు వినతి పత్రాలు సమర్పణ



నిజామాబాద్ ప్రతినిధి, నవంబర్ 13 (ప్రజాజ్యోతి) :

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా ఆశా వర్కర్లకు 18 వేల రూపాయల వేతనం చెల్లించాలని లేనియెడల డిసెంబర్ 15 నుండి నిరవధిక సమ్మెలోకి వెళ్తామని తెలంగాణ ఆశ వర్కర్స్ యూనియన్ సిఐటియు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ సలహాదారులు బోధన్ శాసనసభ్యులు సుదర్శన్ రెడ్డికి, నిజామాబాద్ రూరల్ శాసనసభ్యులు భూపతి రెడ్డికి వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు శంకర్ గౌడ్, ఉపాధ్యక్షులు రమేష్ బాబు మాట్లాడుతూ 20 సంవత్సరాల నుండి ఆశా వర్కర్లు బడుగు బలహీన వర్గాలకు సేవలందిస్తున్నారని, గర్భిణీ బాలింతలకు అండగా నిలబడుతున్నారని, ప్రజలకు సీజనల్ వ్యాధులు అంటు వ్యాధులు శోకకుండా అరికడుతున్నారని అన్నారు.

వివరాలు 2లో

బాధితుడి వైద్య చికిత్సకు రూ.2 లక్షల LOC అందజేత



బాల్కొండ,(ప్రజా జ్యోతి) నవంబర్ 13:

బాల్కొండ నియోజకవర్గ కేంద్రంలోని వేల్పూర్ మండల కేంద్రంలో లుకేమియా వ్యాధితో బాధపడుతూ హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాల్కొండ

వివరాలు 2లో

కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం

ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డి

- కాంగ్రెస్ లో మాజీ సర్పంచ్, మాజీ ఎంపీటీసీ ల చేరిక - కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించిన ఎమ్మెల్యే



సిరికొండ, ప్రజా జ్యోతి

కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి, సంక్షేమానికి ఆకర్షితులై పార్టీలో చేరడం అభినందనీయమని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం డిచ్ పల్లి మండలం మిట్టపల్లి గ్రామ మాజీ సర్పంచ్ గణేష్, రాంపూర్ మాజీ ఎంపీటీసీ లక్ష్మి నారాయణ బీజేపీ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ మేరకు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వారికి ఎమ్మెల్యే కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని..ఆ వాస్తవాలను గుర్తించిన నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని స్పష్టం చేశారు.

వివరాలు 2లో

ఇన్స్టిట్యూషనల్ డెలివరీలను పెంచాల్సిందే

- సమన్వయంతో ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాలను ప్రోత్సహించాలి

- జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డా. రాజశ్రీ

02



తిమ్మాపూర్‌లో "చైల్డ్ ఫ్రెండ్లీ బాలసభ"

విద్యార్థుల భవిష్యత్తుపై సర్పంచ్ పుప్పల నరేష్ ఆశాభావం

02

అలరించిన చైల్డ్ ఫ్రెండ్లీ బాలసభ నేటి బాలలే రేపటి భావి భారత పౌరులు: సర్పంచ్ పుప్పాల నరేష్



మొదటిపేజీ తరువాయి

ఆశవర్కర్లకు 18 వేల

వేతనం చెల్లించాలి

- సిఐటియు ఆధ్వర్యంలో ఎమ్మెల్యేలకు వినతి పత్రాలు సమర్పణ

నిజామాబాద్ ప్రతినిధి, నవంబర్ 13 (ప్రజాజ్యోతి) :

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా ఆశా వర్కర్లకు 18 వేల రూపాయల వేతనం చెల్లించాలని లేనియెడల డిసెంబర్ 15 నుండి నిరవధిక సమ్మెలోకి వెళ్తామని తెలంగాణ ఆశ వర్కర్స్ యూనియన్ సిఐటియు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ సలహాదారులు బోధన్ శాసనసభ్యులు సుదర్శన్ రెడ్డికి, నిజామాబాద్ రూరల్ శాసనసభ్యులు భూపతి రెడ్డికి వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు శంకర్ గౌడ్, ఉపాధ్యక్షులు రమేష్ బాబు మాట్లాడుతూ 20 సంవత్సరాల నుండి ఆశా వర్కర్లు బడుగు బలహీన వర్గాలకు సేవలందిస్తున్నారని, గర్భిణీ బాలింతలకు అండగా నిలబడుతున్నారని, ప్రజలకు సీజనల్ వ్యాధులు అంటు వ్యాధులు శోకకుండా అరికడుతున్నారని అన్నారు. ఉదయం 9 నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు సబ్ సెంటర్లలో విధులు నిర్వహిస్తున్నారని, అనేక సర్వేలలో ప్రభుత్వానికి సహకరిస్తున్నారని అటువంటి ఆశ వర్కర్లకు పెరుగుతున్న ధరలు కనుగుణంగా వేతనాలు పెంచుతామని ఎన్నికల సందర్భంగా హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చి మూడు సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ ఆశా వర్కర్లకు ఇచ్చిన హామీలను అమలు జరపటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అందువల్ల సమస్యల పరిష్కారం కొరకు ఆశా వర్కర్లు డిసెంబర్ 15 నుండి సమ్మెలోకి వెళ్లాలని నిర్ణయించడం జరిగిందని ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే తాను ఇచ్చిన హామీలను అమలు జరపాలని వారు డిమాండ్ చేశారు. ఆశా వర్కర్లకు 50 లక్షల ఇన్సూరెన్స్ సదుపాయాన్ని కల్పించి, చనిపోయిన ఆశ వర్కర్లకు మట్టి ఖర్చులకు 50,000 ఇవ్వాలని రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఐదు లక్షలు చెల్లించాలని, వేతనంలో సగం పెన్షన్ను ఇవ్వాలని ,సంవత్సరానికి 20 రోజులు క్యాజువల్ లీవులను, ఆరు నెలల ప్రసూతి సెలవులను అమలు జరపాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఆశాలకు జరపాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు సుకన్య, స్వప్న, రేణుక ,అనిత, సిఐటియు నాయకులు జంగా గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

పనుల వివరాలు ఇవ్వాలని మున్సిపల్ కమిషనర్ కి వినతి

- పత్రం సమర్పించిన బీజేపీ కౌన్సిలర్ లు

కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 13 (ప్రజాజ్యోతి)

ఈ సందర్భంగా బీజేపీ కౌన్సిలర్ లు మాట్లాడుతూ నూతన పాలక వర్గం ఏర్పాటు అయిన తర్వాత ఇప్పటి వరకు మున్సిపల్ సర్వసభ్య సమావేశాలలో చేసిన తీర్మానాలలో ఎన్ని పనులకు టెండర్లు పిలిచారు, ఎన్ని పనులు పూర్తి అయ్యాయి, ఎన్ని పనులు ఇన్ ప్రోగ్రెస్ లో ఉన్నాయి, ఎన్ని పనులు ప్రారంభం కావల్సి ఉంది. వాటికి ఎంత ఖర్చు అయ్యింది. ఏ నిధుల నుండి ఖర్చు చేశారు.ఏ విభాగానికి ఎంత ఖర్చు చేశారు. తదితర వివరాలు పూర్తి సమాచారం తెలియజేయాలని మున్సిపల్ కమిషన పర్వతాలు కి వినతి పత్రం ఇవ్వడం జరిగిందని అన్నారు. అలాగే పట్టణంలోని పారిశుధ్య సమస్య, పరిష్కారం దిశగా చర్యలు తీసుకోవాలని అన్నారు. రాబోయే వేసవి కాలం దృష్టిలో పెట్టుకొని ఇప్పటి నుండే త్రాగు నీటి సమస్య రాకుండా చర్యలు తిసుకోవాలని అన్నారు.



మొదటిపేజీ తరువాయి

ఇన్స్టిట్యూషనల్ డెలివరీలను పెంచాల్సిందే

- సమన్వయంతో ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాలను ప్రోత్సహించాలి

- జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డా. రాజశ్రీ

నిజామాబాద్ ప్రతినిధి, నవంబర్ 13 (ప్రజాజ్యోతి) :

ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాలను పెంచుతూ, సిజేరియన్ శస్త్ర చికిత్సలను తగ్గిస్తూ, సాధారణ ప్రసవాలను పెంచడానికి అన్ని రకాల చర్యలు సమన్వయంతో తీసుకో వాల్సిన అవసరం ఉంది అని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డా రాజశ్రీ అన్నారు. వైద్య ఆరోగ్య శాఖ ,వైద్య విధాన పరిషత్ సంయుక్త సమావేశం డిఎంహెచ్ఓ చాంబర్ లో శుక్రవారం జరిగింది.జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, వైద్య విధాన పరిషత్ శాఖల మధ్య సమన్వయంతో ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాలను పెంచాల్సిన అవసరం ఉందని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ బి రాజశ్రీ డి సి హెచ్ ఎస్ పి శ్రీనివాస్ ప్రసాద్ తెలియజేశారు. ఈ సందర్భంగా డిఎంహెచ్వో మాట్లాడుతూ. ఏరియా ఆసుపత్రిలో జిల్లా ఆసుపత్రిలో ఉన్నటువంటి హెల్ప్ డెస్క్ ల వద్ద ఈ డి డి లిస్టులు ఉండాలని అందులో నుండి తొమ్మిదవ నెల ఉన్న గర్భిణీ స్త్రీలను తరచూ ఫోన్ ద్వారా సంప్రదిస్తూ ఆసుపత్రిలో నమోదు చేసు కోవాలన్నారు. ప్రభుత్వ ప్రైవేటు ఆసుపత్రిలో సిజేరియన్ శస్త్ర చికిత్సలు పెరగకుండా ప్రాథమిక స్థాయిలోనే ప్రమాదకర లక్షణాలున్న గర్భిణీ స్త్రీలను గుర్తించాలని అన్నారు. జిల్లాలో ప్రతినెల 2000 ప్రసవాలు జరుగుతాయని, వీటి సంఖ్యను సామాజిక ఆరోగ్య కేంద్రాలు, ఏరియా జిల్లా ఆసుపత్రిలో, జరిగేల చూడాలన్నారు. దీనికి అన్ని సిహెచ్సిల వైద్యాధికారులు, ఏరియా ఆసుపత్రిలో సూపరిండెంట్లు, వివిధ పిహెచ్సి ల నుంచి రిఫర్ చేయబడిన గర్భిణీ స్త్రీలను నమోదు చేసుకొని ప్రసవ సేవలు అందేలా చూసినప్పుడు తప్పకుండా ప్రభుత్వ ప్రసవాలు పెరుగుతాయన్నారు. ప్రథమంగా ఆర్మూర్, డిచ్పల్లి, మోర్తాడ్ బోధన్ ,వర్ని, నవీపేట్ ఆస్పత్రులలో ప్రారంభించి, మిగతా అన్ని సిహెచ్సిలు , ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వారికి కేటాయించిన టార్గెట్ ను పూర్తి చేయాలన్నారు. దీనికోసం ఆశ, ఏఎన్ఎం, మెడికల్ ఆఫీసర్, డీజీవో మధ్య కమ్యూనికేషన్ వ్యవస్థను ఏర్పాటు చేసుకుందామని అన్నారు. ప్రతి నర్సింగ్ ఆఫీసర్ వారి ఆసుపత్రుల్లో హెచ్పీవీ వాక్సినేషన్ను, డైలీ ఇమునైజేషన్ను ఇవ్వాల్సిందిగా సూచించారు. ప్రతి సిహెచ్సిలో నెలవారి ప్రసవాలు, ఓపీ సంఖ్య, గర్భిణీ స్త్రీల పరీక్షలు లాంటి సాధారణ సేవల వివరాలు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ప్రతి గురువారాన్ని గర్భిణీ స్త్రీల కోసం హై రిస్క్ డే గా గుర్తించామని ఆరోజు ప్రమాదకర లక్షణాలు గల గర్భిణీ స్త్రీలను డీజీవో వద్దకు పరీక్షల నిమిత్తం పంపాలని తెలియజేశారు. ప్రసవాల జాబితాను ఎం సి హెచ్ పోర్టల్ లో నమోదు చేయకముందే ప్రసవ ప్రణాళికను, కేటాయించిన ఫెసిలిటీని నమోదు చేయాలన్నారు. మొత్తం ప్రసవాల సంఖ్య



ఆన్లైన్ ప్రసవాల వివరాలు ఒకటిగా ఉండాలన్నారు. ప్రసవాలను ప్రతిరోజు ఆన్లైన్లో అప్డేట్ చేయాల్సి ఉందన్నారు పెండింగ్ లేకుండా చూడాలని డీఈవో లకు సూచించారు. సిజేరియన్ శస్త్ర చికిత్సలు మాతృ మరణాల నియంత్రణకోసం జిల్లాస్థాయి మానిటరింగ్, సమన్వయ కమిటీనీ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. నిబంధనల ప్రకారం కేవలం 30 శాతం శస్త్ర చికిత్సలు జరగాలని అందుకు భిన్నంగా శస్త్ర చికిత్సలను నియంత్రించాలని అన్నారు. క్షయ నియంత్రణ అభియాన్ లో భాగంగా క్షయ వ్యాధిగ్రస్తులకు డిజిటల్ ఎక్స్రే సేవలు, న్యూట్రిషన్ కిట్లు, నిక్షేమిత్ర లుగా నమోదు కావాలన్నారు. పోషకాహారం కోసం డిబిటిని క్షయ వ్యాధిగ్రస్తులకు అందేలా చూడాలన్నారు. ఎల్ నినో సందర్భంగా ఏర్పడే ప్రతికూల ఎదుర్కొనుటకు ప్రణాళికలు రచించి రోగులకు నాణ్యమైన సేవలు అందించాలన్నారు. నిమోనియా నియంత్రించుటలో భాగంగా ప్రతి ఆసుపత్రిలో చర్యలు తీసుకోవాలన్నారు. ప్రసవానికి వచ్చిన గర్భిణీ స్త్రీల కోసం వెయిటింగ్ గదిని జి జి హెచ్ లో ఏర్పాటు చేయాలని తెలియజేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో జిల్లా ఉప వైద్యాధికారులు డాక్టర్ విద్య, డాక్టర్ రవీందర్, డాక్టర్ సికందర్ నాయక్, సూపరిండెంట్లు డాక్టర్ ప్రమీద, డాక్టర్ రాహుల్, డాక్టర్ శివ శంకర్, డాక్టర్ అరవింద్, డాక్టర్ బల్వీర్, డాక్టర్ వివేక్, ప్రోగ్రాం అధికారి డాక్టర్ శిఖరా, ఎస్ ఓ రాజేశ్వర్ ,డిహెచ్ఈ ఘన్పూర్ వెంకటేశ్వర్లు, హెల్ప్ డెస్క్ సి హెచ్ ఓ దయా నందు, పిహెచ్ఎన్ నిర్మల, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

బాధితుడి వైద్య చికిత్సకు రూ.2 లక్షల LOC అందజేత

బాల్కొండ,(ప్రజా జ్యోతి) నవంబర్ 13:

బాల్కొండ నియోజకవర్గ కేంద్రంలోని వేల్పూర్ మండల కేంద్రంలో లుకేమియా వ్యాధితో బాధపడుతూ హైదరాబాద్లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాల్కొండ నియోజకవర్గం వేల్పూర్ మండలం పడగల్ గ్రామానికి చెందిన అల్లెపు మనోజ్ వైద్య చికిత్స నిమిత్తం మంజూరైన రూ.2,00,000 (రెండు లక్షల రూపాయల) ఎల్ఓసి ని రాష్ట్ర మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి హైదరాబాద్లోని తన నివాసంలో బాధితుడి కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ సందర్భంగా బాధితుడి కుటుంబ సభ్యులు మాట్లాడుతూ, మనోజ్ వైద్య చికిత్స కోసం రూ.2 లక్షల ఎల్ఓసి మంజూరు చేయించి ఆర్థిక సహాయం అందించిన ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ.. మనోజ్కు మెరుగైన వైద్యం అందించాలని, త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోవాలని ఆకాంక్షించారు.



మొదటిపేజీ తరువాయి

కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం: ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డి

సిరికొండ, ప్రజా జ్యోతి

కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి, సంక్షేమానికి ఆకర్షితులై పార్టీలో చేరడం అభినందనీయమని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం డిచ్ పల్లి మండలం మిట్టపల్లి గ్రామ మాజీ సర్పంచ్ గణేష్, రాంపూర్ మాజీ ఎంపీటీసీ లక్ష్మి నారాయణ బీజేపీ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ మేరకు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వారికి ఎమ్మెల్యే కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని..ఆ వాస్తవాలను గుర్తించిన నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని స్పష్టం చేశారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుండగా.. పార్టీ నాయకులు అందరూ ఐక్యంగా ఉంటూ..ప్రభుత్వం అమలు చేస్తున్న..సంక్షేమ ఫలాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు.పార్టీలో చేరిన గణేష్,లక్ష్మి నారాయణ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి అమోఘమని పేర్కొన్నారు. అభివృద్ధి కోసమే పార్టీలో చేరడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ డిచ్ పల్లి మండల అధ్యక్షులు అంబర్ సింగ్, డీసీసీ ప్రధాన కార్యదర్శి పొలసాని శ్రీనివాస్, రామచందర్ గౌడ్, తారాచంద్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

తిమ్మాపూర్లో "చైల్డ్ ఫ్రెండ్లీ బాలసభ"విద్యార్థుల భవిష్యత్తుపై సర్పంచ్ పుప్పల నరేష్ ఆశాభావం

అలరించిన చైల్డ్ ఫ్రెండ్లీ బాలసభ నేటి బాలలే రేపటి భావి భారత పౌరులు: సర్పంచ్ పుప్పాల నరేష్

మోర్తాడ్నవంబర్13(ప్రజాజ్యోతి)

:నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం మోర్తాడ్ మండలంలోని తిమ్మాపూర్ గ్రామ ఉన్నత పాఠశాలలో స్థానిక సర్పంచ్ పుప్పల నరేష్ అధ్యక్షతన, జి.పి పాలకవర్గ సభ్యుల సమక్షంలో, తిమ్మాపూర్ గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో చైల్డ్ ఫ్రెండ్లీ బాలసభను శు క్రవారం రోజున విద్యార్థుల తో ఉపాధ్యాయుల బృందం నిర్వహించారు. ఈ చైల్డ్ ఫ్రెండ్లీ బాలసభ కార్యక్రమంలో విద్యార్థులు ఉపన్యాస పోటీలు, వ్యాసరచన పోటీలు, క్రీడల పోటీలు, పాటల పోటీలు తిమ్మాపూర్ గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో జరిగిన బాలసభ పాలకవర్గ సభ్యులను, విద్యార్థుల తల్లిదండ్రులను, ఉపాధ్యాయుల బృందాన్ని, తిలకులను అలరింపజేశాయి. చైల్డ్ ఫ్రెండ్లీ బాలసభ లో విద్యార్థులు పాటలు పాడి అలరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ పుప్పల నరేష్, మాట్లాడుతూ, విద్యార్థులు ఉన్నత స్థాయి విద్యను అభ్యసించి, ఉన్నత స్థాయిలో వివిధ రంగాలలో రాణించి గ్రామానికి మండలానికి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని వారు కోరారు. విద్య అనంతరం విద్యార్థులు ఏ.ఏ స్థాయిలో రాణించాలనుకుంటున్నారని స్థానిక సర్పంచ్ కోరగా, పలువురు విద్యార్థులు తాము దేశానికి సేవ చేసి సైనికులమవుతామని, కొందరు వైద్యులమవుతామని, మరికొందరు పోలీస్, ఇతరత్రా ఉద్యోగాలలో రాణిస్తామని తమ అభిప్రాయాలను విద్యార్థిని, విద్యార్థులు, తమ తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. ప్రతిభ చాటిన విద్యార్థిని,విద్యార్థులకు బహుమతి ప్రధానం గావించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థులు, గ్రామ పంచాయతీ కార్యదర్శి, బాస నరేందర్, ఎవీ సమ్మిరెడ్డి, ఉప సర్పంచ్ సదానంద గౌడ్, పాలకవర్గ సభ్యులు కారోబార్, ఉపాధ్యాయుల బృందం, ఆశావర్కర్లు, అంగన్వాడీ టీచర్లు తదితరులు, పాల్గొన్నారు.



బిర్సా ముండా చేసిన పోరాటం చిరస్మరణీయం



కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 13 (ప్రజాజ్యోతి)

గిరిజన యువత ఆయన జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలి జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్భగవాన్ బిర్సా ముండా జయంతిని పురస్కరించుకుని నవంబర్ 15న నిర్వహించనున్న జనజాతీయ గౌరవ దినోత్సవంలో భాగంగా దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న జనజాతీయ గౌరవ వారోత్సవాల సందర్భంగా శు క్రవారం కామారెడ్డి జిల్లా గిరిజన బాలుర పాఠశాలలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ భగవాన్ బిర్సా ముండా చిత్రపటానికి పూలమాల వేసి, జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం విద్యార్థులతో ముచ్చటించి, వివిధ కార్యక్రమాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రశంసాపత్రాలు అందజేశారు. పాఠశాలలో కంప్యూటర్ విద్య అభ్యసిస్తున్న విద్యార్థుల వద్దకు వెళ్లి, వారు నేర్చుకుంటున్న అంశాలను పరిశీలించి, వారి అభ్యాసన వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, కేవలం 24 సంవత్సరాల పిన్న వయస్సులోనే బ్రిటిష్ పాలకులకు వ్యతిరేకంగా పోరాడి, గిరిజనుల భూమి హక్కుల పరిరక్షణ కోసం తన ప్రాణాలను అర్పించిన భగవాన్ బిర్సా ముండా జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయమని అన్నారు. గిరిజనుల హక్కుల కోసం ఆయన చేసిన పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని పేర్కొన్నారు.స్వాతంత్ర్యం అనంతరం గిరిజనుల హక్కుల పరిరక్షణకు రాజ్యాంగపరమైన రక్షణలు కల్పించడంతో పాటు పార్లమెంట్, శాసనసభలు, పంచాయతీలు, వివిధ ప్రభుత్వ సంస్థల్లో గిరిజనులకు సముచిత ప్రాతినిధ్యం కల్పించడం జరిగిందన్నారు. ప్రభుత్వ గిరిజన సంక్షేమ వసతి గృహాలు, గురుకుల పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన వసతులు కల్పిస్తున్నామని, ఇటీవల ప్రభుత్వం విద్యార్థుల భోజన ఖర్చులను సైతం పెంచిందని తెలిపారు.ప్రభుత్వ పాఠశాలలో చదువుకొని హిమాచల్ ప్రదేశ్లోని పర్వతాన్ని అధిరోహించిన గాంధారి మండలానికి చెందిన గిరిజన యువకుడు విశ్లావత్ బన్నీ, దక్షిణాసియా క్రీడల్లో స్వర్ణ పతకం సాధించిన విశ్రాంత సైనిక అధికారి సుబేదార్ రవీందర్ కుమార్లను జిల్లా కలెక్టరేట్లో ఘనంగా సన్మానించిన విషయాన్ని ఈ సందర్భంగా కలెక్టర్ గుర్తుచేశారు.గిరిజన యువత ఇటువంటి ప్రతిభావంతుల జీవితాలను స్ఫూర్తిగా తీసుకొని పట్టుదలతో విద్యను అభ్యసిస్తూ, విద్య, క్రీడలు తదితర అన్ని రంగాల్లో ఉన్నత విజయాలు సాధించాలని కలెక్టర్ ఆకాంక్షించారు.నవంబర్ 15న భగవాన్ బిర్సా ముండా జయంతిని పురస్కరించుకుని నిర్వహించనున్న జనజాతీయ గౌరవ దినోత్సవంలో భాగంగా పాఠశాలలు, కళాశాలలు, ప్రభుత్వ కార్యాలయాల్లో వ్యాసరచన పోటీలు, గిరిజన సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించే ప్రదర్శనలు, ఇతర అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ అధికారి సౌజన్య, తహసీల్దార్ హిమబిందు, ప్రత్యేక అధికారి శ్రీధర్ రెడ్డి, వసతి గృహ సంక్షేమ అధికారి నవీన్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ పక్షి నెమలిని చంపిన ఐదుగురిని అరెస్టు చేసిన బాల్కొండ ఎస్సై యాసిర్ అర్పత్

జాతీయ పక్షి నెమిలి లను చంపిన ఐదుగురిపై కేసు నమోదు చేసి అరెస్టు బాల్కొండ పోలీస్

బాల్కొండ, (ప్రజా జ్యోతి)

నవంబర్ 13 :



బాల్కొండ మండల కేంద్రంలోని ఉదయం 6 గంటలకు నమ్మదగిన సమాచారం మేరకు బాల్కొండ శివారు ప్రాంతంలో సమాచారం మేరకు నేను యాసిర్ అర్ఫాద్ ఎస్సై బాల్కొండ మరియు నాతో పాటు బాల్కొండ పోలీస్ స్టేషన్ పోలీస్ సిబ్బంది పెట్రోలింగ్ చేయుచుండగా ఇండియన్ పెట్రోల్ బంక్ వెనకాల గుర్తు తెలియని వ్యక్తులు జాతీయ పక్షి అయిన నెమిలిలను వేటాడుచున్నారని సమాచారం లాగా అట్టి సమాచారం మేరకు మేము ఇండియన్ పెట్రోల్ బంక్ వెనకాల చేరుకొని గమనిస్తుండగా కొంతమంది వ్యక్తులు ఒక తెల్లని సంచి పట్టుకొని వస్తుండగా మేము వారిని చూసి ఆగమని ఇదేమిటని అడగగా వారు మిమ్మల్ని చూసి పారిపోవడానికి ప్రయత్నం చేయుచుండగా మేము వారిని పట్టుకుని వాళ్ల పేర్లు అడగగా మొదటి వ్యక్తి పేరు సంగీల నరసింహ రెండవ వ్యక్తి మేరీ కల్ అంకం రావు మూడవ వ్యక్తి మేకల రామయ్య నాలుగవ వ్యక్తి మెలిక కళ్యాణ్ ఐదవ వ్యక్తి మెరికా అంకంరావు తెల్ల సంచిలో చూడగా అందులో రెండు నెమలి చనిపోయి ఉన్నవి మరియు



ఒక టార్చ్ లైట్ ఒక బ్యాటరీ మరియు వేటలకు సంబంధించి వల కూడా వారి దగ్గర ఉన్నది దీన్నిబట్టి వీరు అడవి జంతువులను పశువులను వేటాడే గ్యాంగ్ల పరిగణించడం జరిగినది. అక్కడే పంచనామా నిర్వహించి పోలీస్ స్టేషన్ కి తీసుకొని వచ్చి ఇట్టి జాతీయ పక్షి అయిన నెమలిని చంపిన ఐదుగురు వ్యక్తులపై వైల్డ్ లైఫ్ అనిమల్ ప్రొటెక్షన్ యాక్ట్ కింద కేసు నమోదు చేసి జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్ట్ ఆర్మూర్ ముందు హాజరు పరచడం జరుగుతున్నది ఇకనుండి ఎవరైనా అడవి జంతువులను గాని వన్య ప్రాణులను గాని వేటాడితే తక్షణమే వారిపై కఠిన చర్యలు తీసుకొనబడును.

శ్రీ భాష్యం పాఠశాలలో బాలల దినోత్సవ కార్యక్రమాలు

బాల్కొండ, (ప్రజా జ్యోతి)

నవంబర్ 13:



బాల్కొండ మండలం లోని శ్రీ భాష్యం పాఠశాల లో చాచా నెహ్రూ జన్మదిన బాలల దినోత్సవం సందర్భంగా విద్యార్థిని, విద్యార్థులు ఉపాధ్యాయులుగా నిర్వహించి పలు సంస్కృతిక కార్యక్రమాలు మరియు ఆటల పోటీలను నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో పాఠశాల కరస్పండెంట్ భూస రత్నాకర్, ఉపాధ్యాయ్యినులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

పదో తరగతి పరీక్ష ఫీజుల పేరుతో ప్రైవేట్ పాఠశాలల దోపిడీకి అడ్డుకట్ట వేయాలి

అధిక ఫీజులు వసూలు చేసే పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి - TGVP

బోధన్:

పదో తరగతి పరీక్ష ఫీజుల పేరుతో విద్యార్థుల నుంచి అధిక మొత్తంలో డబ్బులు వసూలు చేస్తూ దోపిడీకి పాల్పడుతున్న ప్రైవేట్ పాఠశాలలపై సంబంధిత విద్యాశాఖ అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని తెలంగాణ విద్యార్థి పరిషత్ (ఏ+వూ) బోధన్ డివిజన్ అధ్యక్షులు మీసాలే నాగేష్ డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల ప్రకారం పదో తరగతి పరీక్ష ఫీజు రూ.125 మాత్రమే ఉండగా, కొన్ని ప్రైవేట్ పాఠశాలలు పరీక్ష ఫీజుల పేరుతో విద్యార్థుల నుంచి రూ.1,000 నుంచి రూ.2,000 వరకు వసూలు చేస్తున్నాయని ఆరోపించారు. పరీక్ష ఫీజుల పేరుతో పేద, మధ్యతరగతి విద్యార్థుల తల్లిదండ్రులపై అధిక ఆర్థిక భారం మోపడం అన్యాయమని అన్నారు.పరీక్ష ఫీజుల పేరుతో అధిక మొత్తంలో వసూలు చేస్తున్న ప్రైవేట్ పాఠశాలలపై విద్యాశాఖ అధికారులు తక్షణమే విచారణ చేపట్టి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా నిర్ణీత పరీక్ష ఫీజు మినహా అదనంగా వసూలు చేసిన మొత్తాన్ని విద్యార్థుల తల్లిదండ్రులకు తిరిగి చెల్లించాలని కోరారు.లేని పక్షంలో ఈ విషయాన్ని జిల్లా విద్యాశాఖ అధికారి (ణజుూ) మరియు జిల్లా కలెక్టర్ గారి దృష్టికి తీసుకెళ్లి, విద్యార్థులకు న్యాయం జరిగే వరకు తెలంగాణ విద్యార్థి పరిషత్ పోరాటం కొనసాగిస్తుందని హెచ్చరించారు. విద్యార్థుల హక్కుల పరిరక్షణ కోసం తెలంగాణ విద్యార్థి పరిషత్ నిరంతరం పోరాటం చేస్తుందని, విద్యార్థులకు అన్యాయం జరిగితే అండగా నిలుస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్యదర్శి నిఖిల్ తదితరులు పాల్గొన్నారు



స్మైల్స్ ది స్కూల్‌లో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

భారతీయ సంస్కృతి, సంప్రదాయాల వైభవాన్ని చాటిన చిన్నారులు

ఆర్మూర్, (ప్రజా జ్యోతి) నవంబర్ 13 :

ఆర్మూర్ మండల కేంద్రంలోని స్మైల్స్ ది స్కూల్ ఆర్మూర్‌లో బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రత్యేక కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా “భిన్నత్వంలో ఏకత్వం -- ఒకే భారతదేశం, అనేక సంస్కృతులు” అనే ఇతివృత్తంతో నిర్వహించిన ఫ్యాన్సీ డ్రెస్ కార్యక్రమంలో చిన్నారులు భారతదేశంలోని వివిధ రాష్ట్రాల సంప్రదాయ దుస్తులు ధరించి అందరినీ ఆకట్టుకున్నారు.రాజస్థానీ,గుజరాతీ, పంజాబీ,కాశ్మీరీ, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కేరళ, మహారాష్ట్ర తదితర రాష్ట్రాల సంప్రదాయ వస్త్రధారణలో చిన్నారులు ఎంతో అందంగా ముస్తాబై ఆయా రాష్ట్రాల సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించారు. చిన్నారుల అద్భుతమైన వేషధారణలు, ఉత్సాహభరితమైన ప్రదర్శనలు కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ప్రతి చిన్నారి తనకు కేటాయించిన రాష్ట్రాన్ని ఎంతో ఆనందంగా, ఉత్సాహంగా ప్రతినిధ్యం వహించడం అందరినీ విశేషంగా ఆకట్టుకుంది.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ మరియు ప్రిన్సిపాల్ శబానా గౌహర్ మాట్లాడుతూ, భారతదేశం అనేక భాషలు, మతాలు, సంస్కృతులు, సంప్రదాయాలకు నిలయమని, చిన్నతనం నుంచే పిల్లలకు మన దేశ వైవిధ్యం, ఐక్యత గురించి తెలియజేయడం ఎంతో అవసరమని పేర్కొన్నారు.పాఠశాల డైరెక్టర్ రఫీ గోహర్ మాట్లాడుతూ, భారతదేశంలోని ప్రతి రాష్ట్రానికి ప్రత్యేకమైన సంస్కృతి, చరిత్ర, సంప్రదాయాలు ఉన్నాయని, వాటిని గౌరవించడం ప్రతి భారతీయుడి బాధ్యత అని తెలిపారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా పిల్లల్లో దేశభక్తి, జాతీయ సమైక్యత, ఇతర సంస్కృతుల పట్ల గౌరవభావం పెంపొందుతాయని వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సింధూర, స్వప్న, మానస, హారిక, గాయత్రి, నవ్యశ్రీ తదితరులు చురుకుగా పాల్గొని కార్యక్రమం విజయవంతం కావడానికి కృషి చేశారు. తల్లిదండ్రులు కూడా ఎంతో ఉత్సాహంగా సహకరించారు. చిన్నారుల ఉత్సాహం, ఉపాధ్యాయుల కృషి, తల్లిదండ్రుల



సహకారంతో ఈ బాలల దినోత్సవ వేడుకలు ఎంతో విజయవంతంగా, ఆనందోత్సాహాల మధ్య ముగిశాయి.

అదుపుతప్పి ఆటో బోల్తా పలువురికి గాయాలు

ప్రజా జ్యోతి,లింగంపేట్ నవంబర్ 13

లింగంపేట్ మండలం ముస్తాపూర్ గ్రామ సమీపంలో అదుపుతప్పి ఆటో బోల్తా పడటంతో పలువురు ప్రయాణికులకు గాయాలైన ఘటన చోటుచేసుకుంది.కామారెడ్డి నుంచి కన్నాపూర్ వైపు వెళ్తున్న ఆటో మార్గమధ్యలో అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ఆటోలో ప్రయాణిస్తున్న పలువురికి గాయాలయ్యాయి. ప్రమాదాన్ని గమనించిన స్థానికులు వెంటనే స్పందించి క్షతగాత్రులను ఆటో నుంచి బయటకు తీసి సహాయక చర్యలు చేపట్టారు.సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని 108 అంబులెన్స్ సహాయంతో క్షతగాత్రులను చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు.



అటవీ భూముల ఆక్రమణలపై అధికారుల కొరడా.. 50 ఎకరాల భూమి స్వాధీనం

ప్రజా జ్యోతి,లింగంపేట్ నవంబర్ 13

లింగంపేట్: అటవీ భూముల పరిరక్షణే లక్ష్యంగా అటవీశాఖ అధికారులు ఆక్రమణలపై చర్యలు చేపట్టారు. లింగంపేట మండలం బొల్లారం ఫారెస్ట్ సెక్షన్ పరిధిలోని ఎక్కపల్లి తండా శివారులో ఆక్రమణకు గురైన సుమారు 50 ఎకరాల అటవీ భూమిని అధికారులు స్వాధీనం చేసుకున్నారు.డిప్యూటీ రేంజ్ ఫారెస్ట్ అధికారి కుమార్ త్రిపాఠి ఆదేశాల మేరకు కంపార్ట్‌మెంట్ నంబర్ 691లో జేసీబీ సహాయంతో కందకాలు తవ్వించి, అటవీ భూమిలో ఏర్పాటు చేసిన ఫెన్సింగ్ వైర్లను తొలగించారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ అటవీ సంపదను కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. అటవీ భూములను ఆక్రమించేందుకు ప్రయత్నిస్తే చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అటవీ భూముల పరిరక్షణకు నిరంతరం చర్యలు కొనసాగిస్తామని స్పష్టం చేశారు.



నేరాల నియంత్రణకు పటిష్ట చర్యలు చేపట్టాలి

పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించాలి..

దేవునిపల్లి పోలీస్ స్టేషన్ వార్షిక తనిఖీలో డీఎస్పీ మధుసూదన్ ఆదేశం

కామారెడ్డి రూరల్, నవంబర్ 13 (ప్రజాజ్యోతి)

పోలీస్ స్టేషన్ పరిధిలో నేరాల నియంత్రణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని, పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించే దిశగా అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని కామారెడ్డి డీఎస్పీ శ్రీ మధుసూదన్ సూచించారు. శుక్రవారం వార్షిక తనిఖీల్లో భాగంగా దేవునిపల్లి పోలీస్ స్టేషన్‌ను సందర్శించి ఆయన తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌లోని వివిధ రికార్డులను, కేసులకు సంబంధించిన వివరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. నమోదైన కేసుల దర్యాప్తు పురోగతిపై ఎస్ఐ రంజిత్‌ను అడిగి తెలుసుకున్నారు. ప్రతి కేసులో సమగ్రంగా, నిష్పక్షపాతంగా దర్యాప్తు చేపట్టి బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న కేసులపై ప్రత్యేక దృష్టి సారించి, వాటిని వీలైనంత త్వరగా పరిష్కరించాలని ఆదేశించారు.

రాత్రి గస్తీని మరింత పటిష్టం చేయాలి

పోలీస్ స్టేషన్ పరిధిలో నేరాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్న ప్రాంతాలను ముందుగానే గుర్తించి ఆయా ప్రాంతాల్లో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని డీఎస్పీ సూచించారు. ముఖ్యంగా రాత్రి సమయాల్లో గస్తీని ముమ్మరం చేయడంతో పాటు అనుమానాస్పద వ్యక్తులు, కార్యకలాపాలపై నిఘా ఉంచాలని తెలిపారు. నేరాలు జరిగిన తర్వాత స్పందించడం కంటే, నేరాలు జరగకుండా ముందస్తు నివారణ చర్యలు చేపట్టడమే పోలీసుల ప్రధాన బాధ్యత అని పేర్కొన్నారు.ప్రజలకు పోలీసులపై నమ్మకం పెరిగేలా విధులు నిర్వహించాలని, ప్రజల సమస్యల పట్ల సత్వరమే స్పందిస్తూ శాంతిభద్రతల పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని పోలీస్ సిబ్బందికి సూచించారు. ఈ వార్షిక తనిఖీల కార్యక్రమంలో కామారెడ్డి రూరల్ సీఐ శ్రీధర్ గౌడ్, దేవునిపల్లి ఎస్ఐ రంజిత్, ఎస్ఐ బాల్ రెడ్డి, పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

బీసీ సంక్షేమ సంఘం వైస్ ప్రెసిడెంట్‌గా రాజేందర్ సింగ్ నియామకం

ప్రజా జ్యోతి,లింగంపేట్ నంబర్ 13

లింగంపేట్ మండలంలోని మోతే గ్రామానికి చెందిన రాజేందర్ సింగ్‌ను జాతీయ బీసీ సంక్షేమ సంఘం మండల వైస్ ప్రెసిడెంట్‌గా నియమించినట్లు జిల్లా అధ్యక్షుడు చింతల శంకర్ తెలిపారు.ఈ సందర్భంగా రాజేందర్ సింగ్ మాట్లాడుతూ బీసీల అభ్యున్నతికి, వారి హక్కుల సాధనకు మరియు రాజ్యాధికార సాధనకు నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. తనపై నమ్మకంతో ఈ బాధ్యత అప్పగించిన రాష్ట్ర నాయకులు కాముని సుదర్శన్ నేత, జిల్లా అధ్యక్షుడు చింతల శంకర్, లింగమయ్యలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.





ఘనంగా బాలల దినోత్సవం

బాల్కొండ, (ప్రజా జ్యోతి) నవంబర్ 13 :

బాల్కొండ మండల కేంద్రంలోని కృష్ణవేణి ఉన్నత పాఠశాలలో శుక్రవారం బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థిని, విద్యార్థులు ఆటపాటలతో చిందులేశారు.చిన్నారులు వేసిన వివిధ రకాల వేషధారణలు అతిథులను ఆకట్టుకున్నాయి. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జన్మదిన సందర్భంగా పాఠశాల ఆవరణలో ఏర్పాటుచేసిన బాలల దినోత్సవం కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థులు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ చేసిన సేవలను వారు కొనియాడారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ల సగ మస్తుల విగ్నేశ్వర్,ఆకుల లక్ష్మణ్, ప్రిన్సిపాల్ విజయ్ కర్తన్, ఉపాధ్యబృందం పాల్గొనారు.



టీఆర్ఎస్‌కు జోష్..

సంపత్ గౌడ్ ఆధ్వర్యంలో 30 మంది యువకుల చేరిక

ప్రజాజ్యోతి,లింగంపేట్ నంబర్ 13

లింగంపేట్ పట్టణంలో టీఆర్ఎస్ పార్టీకి యువత నుంచి మంచి స్పందన లభిస్తోంది. ఎల్లారెడ్డి నియోజకవర్గ టీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జి ఎదురుగట్ల సంపత్ గౌడ్ ఆధ్వర్యంలో లింగంపేట్ పట్టణానికి చెందిన సుమారు 30 మంది యువకులు పార్టీలో చేరారు.ఈ సందర్భంగా ఠాగూర్, ఒడ్డే మహేష్, సుప్పల నారాయణ, బోనాల్ మాణిక్యం, చాకలి అశోక్, అరవింద్,నాగరాజు, సాయిలు, బెస్త పోచయ్య, కాశీరాం, రాజుతో పాటు పలువురు యువ నాయకులకు సంపత్ గౌడ్ పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.యువత రాజకీయాల్లో చురుకైన పాత్ర పోషిస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఈ సందర్భంగా నాయకులు ఆకాంక్షించారు. యువ నాయకుల చేరికతో లింగంపేట్‌లో పార్టీకి మరింత ఉత్సాహం, బలం చేకూరిందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో లింగంపేట్ మండల అధ్యక్షుడు పోకల సాయిరాం, జిల్లా యువజన అధ్యక్షుడు జైల్ సింగ్, మహిళా అధ్యక్షురాలు సావిత్రి, కార్యదర్శి మహేందర్, మండల సీనియర్ నాయకులు రమేష్, ఆరీఫ్, సంగయ్య, రాహూఫ్, ఖాజా, శ్రీరామ్, చాకలి అనిల్ తదితరులు పాల్గొన్నారు.



ఫీజు బకాయిలను విడుదల చేయాలని కోరుతూ టిఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో భారీ నిరసన ర్యాలీ

- కదిలిన విద్యార్థి లోకం నిరసనలో పాల్గొన్న 5000 ల మంది విద్యార్థులు.
- విద్యార్థుల సమస్యలను పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలం.

కోటగిరి, నవంబర్ 13, ప్రజా జ్యోతి.

కామారెడ్డి జిల్లా కేంద్రంలో తెలుగునాడు విద్యార్థి సమాఖ్య (టిఎన్ఎస్ఎఫ్) రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న ఫీజు బకాయాలను పూర్తిగా విడుదల చేయాలని కోరుతూ 5000 ల మంది విద్యార్థులతో నిరసన,భారీ ర్యాలీని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మాజీ ఎమ్మెల్యే,టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కాట్రగడ్డ ప్రసూన మాట్లాడుతూ రేవంత్ రెడ్డి పేద విద్యార్థులకు సంబంధించిన ఫీజు బకాయలను విడుదల చేయకపోవడంతో విద్యార్థులు తీవ్రమైన ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని, కోర్సులు పూర్తి చేసుకున్నప్పటికీ వారి సర్టిఫికెట్స్ కళాశాలలోనే ఉండిపోవడంతో ఉన్నత విద్యకు బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ ఓబీసీ విద్యార్థులు దూరమవుతున్నారని వెంటనే పెండింగ్ ఫీజు బకాయాలను విడుదల చేయాలని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడడం జరిగింది,రాబోయే రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం కార్యాచరనను రూపొందిస్తామని అన్నారు.ఈ సందర్భంగా టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర బాధ్యులు పర్లపల్లి రవీందర్,డాక్టర్ నీల బాలు మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాల కు సంబంధించిన ఫీజు బకాయలను విడుదల చేయకుండా,ఈ విద్యా సంవత్సరానికి సంబంధించిన వాటినే విడుదల చేసి ప్రభుత్వం విద్యార్థులను మోసం చేస్తుందని,కమిషన్లు తీసుకుని కాంగ్రెస్ ప్రభుత్వం ఫీజుబకాయలు ఇవ్వడం జరిగిందని,పక్కనే ఉన్న నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని కళాశాలలకు ఫీజుబకాయలు విడుదల కావడం జరిగితే కామారెడ్డికి ఎందుకు విడుదల చేయలేదు అని ప్రశ్నించారు.33 జిల్లాలలో కొన్ని జిల్లాలలోని కళాశాలలకు విడుదల చేసి,మరికొన్ని జిల్లాల కళాశాలలకు ఫీజు బకాయలు విడుదల చేయకపోవడంలో గల ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు.గతంలో ఫీజుబకాయలు చెల్లించాలని పోరాట బాట పట్టిన రేవంత్ రెడ్డి మరి ప్రస్తుతం విద్యార్థుల ఫీజు బకాయలను ఎందుకు చెల్లించడం లేదని ప్రశ్నించారు రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్లో ఉన్న ఫీజు బకాయాలను విడుదల చేయకపోతే వేలాదిమంది విద్యార్థులతో ప్రజా భవన్ ముట్టడిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు మోతె రాజిరెడ్డి,చౌట గణేష్, సవీందర్ నాయక్,కొత్త వినయ్ యూసుఫ్,మన్నన్,రవి కుమార్,అంజల్ రెడ్డి లు పాల్గొనడం జరిగింది.



ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

- కామారెడ్డిలో పోలీసుల స్పెషల్ డ్రైవ్

పెండింగ్ ఫైన్లు కట్టించి, నంబర్ ప్లేట్లు బిగించిన పోలీసులు మైనర్లకు వాహనాలు ఇవ్వొద్దని తల్లిదండ్రులకు హెచ్చరిక





కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 13 (ప్రజాజ్యోతి)

కామారెడ్డి పట్టణంలో ట్రాఫిక్ నియంత్రణ, రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా పోలీసులు ప్రత్యేక వాహన తనిఖీలు చేపట్టారు. జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర ఆదేశాల మేరకు పట్టణ సీఐ నరహరి ఆధ్వర్యంలో ట్రాఫిక్ ఎస్ఐ చంద్రశేఖర్ సిబ్బందితో కలిసి ప్రధాన రహదారులపై తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా నంబర్ ప్లేట్లు లేకుండా నడుపుతున్న వాహనాలను నిలిపివేసి, వాహనదారులకు జరిమానా విధించడమే కాకుండా అక్కడికక్కడే నంబర్ ప్లేట్లను బిగించారు. అలాగే, పట్టుబడిన వాహనాలపై గతంలో ఉన్న పెండింగ్ చలాన్లను (ఫైన్లు) ఆన్‌లైన్‌లో తనిఖీ చేసి వాహనదారుల చేత కట్టించారు. మరోసారి నంబర్ ప్లేట్లు లేకుండా పట్టుబడితే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. అదేవిధంగా, తల్లిదండ్రులు మైనర్లకు ఎట్టి పరిస్థితుల్లోనూ వాహనాలు ఇవ్వకూడదని, మైనర్లు డ్రైవింగ్ చేస్తూ పట్టుబడితే వాహన యజమానులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. పట్టణంలో ఈ తనిఖీలు ఇకపై నిరంతరం కొనసాగుతాయని, వాహనదారులు నిబంధనలు పాటించి పోలీసులకు సహకరించాలని సూచించారు.

గ్రామంలో ప్రతి నీటి బొట్టు ను వృధా చేయకుండా కాపాడుకుందాం

కోటగిరి, నవంబర్ 13, ప్రజా జ్యోతి.

కోటగిరి గ్రామపంచాయతీ పాలకవర్గ సమావేశం సర్పంచ్ బర్ల మధుకర్ వారి అధ్యక్షతన శుక్రవారం నిర్వహించగా ఎంపీడీఓ విష్ణు ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని ఎల్ నీ నో దృష్ట్యా ప్రతి నీటి బొట్టు వృధా కాకుండా ఇంటింటికి ఇంకుడు గుంతలు నిర్మించేలా ప్రతి వార్డు సభ్యులు చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు అదే విధంగా సింగిల్ ఫేజ్ మోటార్ల వద్ద మినీ వాటర్ ట్యాంకులు నిర్మించాలని ఆయన వివరించారు . ఇట్టి సమావేశంలో పంచాయతీ కార్యదర్శి సందీప్, ఉపసర్పంచ్ అలీనా టఫిన్, వార్డు సభ్యులు గంగాధర్, తౌఫిక్,వాజిద్,సతీష్, సైబాస్ ఖాన్,శ్రీనివాస్,షబానా బేగం, సంధ్యారాణి పాల్గొన్నారు.



ఈ నెల 16 నుంచి మండల స్థాయి క్రీడా పోటీలు

ముప్కాల్, ప్రజాజోతి నవంబర్ 13

ముప్కాల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో ఈ నెల 16వ తేదీ సోమవారం నుంచి 18వ తేదీ బుధవారం వరకు మండల స్థాయి క్రీడా పోటీలు నిర్వహించనున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం. గంగారాం తెలిపారు.ముప్కాల్, బాల్కొండ మండలాలకు సంబంధించిన మండల స్థాయి క్రీడా పోటీలను నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రీ ప్రైమరీ స్థాయి విద్యార్థులకు సైతం క్రీడల్లో ప్రాధాన్యత కల్పించనున్నట్లు వెల్లడించారు.ఈ పోటీల్లో పాల్గొనేందుకు ఆయా పాఠశాలల క్రీడా బృందాలు, విద్యార్థులు ముందస్తుగా సిద్ధంగా ఉండాలని ఈ సందర్భంగా సూచించారు.

శ్రీ సరస్వతీ శిశు మందిరం పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

ముప్కాల్ ప్రజాజోతి నవంబర్ 13

ముప్కాల్ మండలంలోని శ్రీ సరస్వతీ శిశు మందిరం పాఠశాలలో బాలల దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొన్నారు.బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని చిన్నారులకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఇందులో భాగంగా విద్యార్థులు ఒకరోజు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. ఉపాధ్యాయుల పాత్రను పోషిస్తూ తరగతి గదుల్లో విద్యాబోధన చేయడం అందరినీ ఆకట్టుకుంది. ఉపాధ్యాయులుగా మారిన చిన్నారులు ఎంతో ఉత్సాహంగా పాఠాలు చెప్పడంతో పాటు, క్రమశిక్షణ, బోధనా పద్ధతులను అనుసరిస్తూ తమ ప్రతిభను చాటుకున్నారు.ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, ఆత్మవిశ్వాసం, బాధ్యతాయుత భావన పెంపొందుతాయని ఉపాధ్యాయులు తెలిపారు. బాలలలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయడంతో పాటు, వారికి విద్య పట్ల ఆసక్తిని పెంపొందించడమే ఇలాంటి కార్యక్రమాల ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు చిన్నారులకు బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. విద్యార్థుల ఆనందోత్సాహాల మధ్య వేడుకలు ఆహ్లాదకరంగా సాగాయి.



ఘనంగా బాలల దినోత్సవం

మదర్ తెరిస్సా,వెంకటేశ్వర్ హై స్కూల్లో బాలల దినోత్సవం

బాల్కొండ, (ప్రజా జ్యోతి) నవంబర్ 13:

పండిత్ జవహర్ లాల్ నెహ్రూ జన్మదినం పురస్కరించుకొని బాల్కొండ మండల కేంద్రంలోని మదర్ తెరిసా హైస్కూల్, శ్రీ వెంకటేశ్వర హైస్కూల్లో శుక్రవారం బాలల దినోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులకు ఆహ్లాదాన్ని, ఆనందాన్ని కలిగించే పలు పోటీలను నిర్వహించారు. అనంతరం స్వీట్లు విద్యార్థులకు పంచిపెట్టారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ కే రామలక్ష్మి, హెడ్ మాస్టారు లు కే సుబ్బారెడ్డి, నరసింహారెడ్డిలు పాల్గొన్నారు.



వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు

ప్రజా జ్యోతి,లింగంపేట నవంబర్ 13

లింగంపేట్ మండలోని ముంబాజీపేట్ తండాలో శుక్రవారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు 'కేతి బచావో అభియాన్' అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా వ్యవసాయ అధికారులు మాట్లాడుతూ రైతులు పంటల మార్పిడి విధానాన్ని పాటించాలని, భూసార పరీక్షల ఆధారంగా ఎరువులను వినియోగించాలని సూచించారు. రసాయన ఎరువులు, పురుగుమందుల వాడకాన్ని తగ్గించి ప్రకృతి వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ మంజా అన్నాస్ రావు, ఆత్మ కమిటీ చైర్మన్ జరుపుల దశరథ్, రైతులు తదితరులు పాల్గొన్నారు.



సైబర్ మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

ప్రజా జ్యోతి,లింగంపేట్ నవంబర్ 13

లింగంపేట్: సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని లింగంపేట్ ఎస్ఐ దీపక్ కుమార్ సూచించారు. మండలంలోని శెట్పల్లి గ్రామంలో శుక్రవారం ఎస్ఐ దీపక్ కుమార్ ఆధ్వర్యంలో సైబర్ నేరాలపై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ, గుర్తుతెలియని వ్యక్తులకు ఓటీపీలు, బ్యాంకు ఖాతా వివరాలు, ఏటీఎం పిన్ నంబర్లు వంటి వ్యక్తిగత సమాచారాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ వెల్లడించకూడదని సూచించారు. ఆన్‌లైన్ లావాదేవీలు నిర్వహించే సమయంలో అప్రమత్తంగా ఉండాలని, సైబర్ నేరగాళ్ల మాయమాటలకు మోసపోవద్దని ప్రజలకు అవగాహన కల్పించారు.ఎవరైనా సైబర్ మోసానికి గురైతే ఏమాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే 1930 హెల్ప్‌లైన్ నంబర్‌కు ఫిర్యాదు చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ అట్టెం శ్రీనివాస్, పాలకవర్గ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాల్కొండలో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు





బాల్కొండ, (ప్రజా జ్యోతి) నవంబర్ 13 :

బాల్కొండ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. భారతదేశ తొలి ప్రధానమంత్రి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకుని నవంబర్ 13 న నిర్వహించిన ఈ వేడుకల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు బట్టు రాజేశ్వర్, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు కలిసి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు బట్టు రాజేశ్వర్ మాట్లాడుతూ, దేశ భవిష్యత్తు తరగతి గదుల్లోనే రూపుదిద్దుకుంటుందని, విద్యార్థులే రేపటి పౌరులని పేర్కొన్నారు. విద్యార్థినీ విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదల, మంచి నడవడికతో విద్యలో రాణిస్తూ తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మరియు పాఠశాలకు మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని ఆకాంక్షించారు. బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థులు ఉపాధ్యాయులుగా, ప్రధానోపాధ్యాయులుగా బాధ్యతలు స్వీకరించి తరగతి గదుల్లో పాఠాలు బోధించారు. ఉపాధ్యాయుల బాధ్యతలను స్వయంగా నిర్వహించడం ద్వారా బోధనా నైపుణ్యాలు, నాయకత్వ లక్షణాలు మరియు బాధ్యతాయుతమైన భావాలను అలవర్చుకున్నారు. విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకత మరియు ప్రతిభను వెలికితీసేందుకు వ్యాసరచన, ఉపన్యాసం, చిత్రలేఖనం తదితర పోటీలతో పాటు వివిధ క్రీడా పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో ప్రతిభ కనబరిచి విజయం సాధించిన విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుల చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమం విద్యార్థుల్లో ఆనందోత్సాహాలను నింపడంతో పాటు నాయకత్వ లక్షణాలు, ఆత్మవిశ్వాసం, సృజనాత్మకతను పెంపొందించేలా విజయవంతంగా సాగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు ఎం. ప్రశాంత్ కుమార్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు,విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఎం.పి.పి.ఎస్. సారంపల్లి పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

బాలలే రేపటి భారత పౌరులు.. వారి భవిష్యత్తుకు విద్యే పునాది

కామారెడ్డి రూరల్ నవంబర్ 13 ప్రజా జ్యోతి

కామారెడ్డి మండలం ఎం.పి.పి.ఎస్. సారంపల్లి ప్రాథమిక పాఠశాలలో బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో విద్యార్థుల ఆనందోత్సాహాల మధ్య వేడుకలు నిర్వహించారు. బాలల దినోత్సవ ప్రాముఖ్యతను ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు పటేల్ అనిల్ మాట్లాడుతూ బాలలే రేపటి భారత పౌరులని, విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదలతో చదువుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు. ప్రతి విద్యార్థి తనలోని ప్రతిభను వెలికితీసి దేశాభివృద్ధిలో భాగస్వామి కావాలని సూచించారు.అనంతరం విద్యార్థులందరికీ బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుధారాణి, శరణ్య, శిరీష, అర్చనతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.



ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేసిన డీసీఓ

ప్రజా జ్యోతి,లింగంపేట్ నవంబర్ 13

లింగంపేట్ మండలంలోని శెట్టిపల్లి,సంగారెడ్డి పీఏసీఎస్ పరిధిలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని డీసీఓ రామ్మోహన్, క్లస్టర్ ఆఫీసర్ లక్ష్మణ్ సందర్శించి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ధాన్యం కొనుగోలు ప్రక్రియకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. ధాన్యంలో తేమ శాతాన్ని, నాణ్యత ప్రమాణాలను తప్పనిసరిగా పరీక్షించాలని అధికారులకు సూచించారు. ఏఈఓ ధృవీకరణ పత్రం పొందిన అనంతరం మాత్రమే ధాన్యాన్ని తూకం వేయాలని స్పష్టం చేశారు. ప్రభుత్వం కేటాయించిన అలాట్‌మెంట్ ప్రకారం ధాన్యాన్ని గోదాములకు తరలించాలనిఆదేశించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియను పారదర్శకంగా,వేగవంతంగా నిర్వహించాలని ఈ సందర్భంగా అధికారులు సూచించారు.

'కేతి బచావో అభియాన్'పై అవగాహన సదస్సు

ప్రజా జ్యోతి,లింగంపేట్ నవంబర్ 13

లింగంపేట్ మండలంలోని బోనాల గ్రామంలో శుక్రవారం 'కేతి బచావో అభియాన్' కార్యక్రమంలో భాగంగా రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి అనిల్ కుమార్, మరియు ఏడిఏ, సుధా మాధురి మాట్లాడుతూ రైతులు భూసార పరీక్షల ఆధారంగా సమతుల్య ఎరువులను వినియోగించాలని సూచించారు. పంట కోత అనంతరం మిగిలిన వ్యర్థాలను కాల్చకుండా భూమిలోనే కలియదున్నడం ద్వారా నేల సారాన్ని పెంపొందించుకోవాలని తెలిపారు. నీటి వనరులను పొదుపుగా వినియోగిస్తూ పర్యావరణానికి అనుకూలమైన వ్యవసాయ పద్ధతులను పాటించాలని రైతులకు సూచించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ గమిర్య నాయక్, ఏఈవో రాజ్యలక్ష్మితో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.



ఎన్నికల అవగాహన క్విజ్, వ్యాసరచన పోటీల్లో చిన్నమల్లారెడ్డి విద్యార్థుల ప్రతిభ

క్విజ్‌లో గ్రీష్మ, ప్రణతికి మూడో స్థానం..

వ్యాసరచనలో నిహారికకు మూడో స్థానం

కామారెడ్డి రూరల్, నవంబర్ 13 (ప్రజాజ్యోతి)

విద్యార్థుల్లో ఎన్నికల ప్రక్రియపై అవగాహన పెంపొందించేందుకు నిర్వహించిన పోటీల్లో చిన్నమల్లారెడ్డి జడ్పీహెచ్ఎస్ బాలికల పాఠశాల విద్యార్థులు ప్రతిభ చాటారు. ఆర్డీవో ఆధ్వర్యంలో కామారెడ్డి డివిజన్ స్థాయిలో 'ఇంపార్టెన్స్ ఆఫ్ ఎలక్టోరల్ రోల్' అనే అంశంపై నిర్వహించిన క్విజ్, వ్యాసరచన పోటీల్లో పాఠశాలకు చెందిన పదో తరగతి విద్యార్థినులు బహుమతులు సాధించారు.క్విజ్ పోటీలో పదో తరగతి విద్యార్థినులు గ్రీష్మ, ప్రణతి మూడో స్థానాన్ని కైవసం చేసుకోగా, వ్యాసరచన పోటీలో వడ్ల నిహారిక మూడో స్థానంలో నిలిచింది. విజయం సాధించిన విద్యార్థులకు నవంబర్ 17వ తేదీన జిల్లా స్థాయిలో పరీక్ష నిర్వహించనున్నట్లు కామారెడ్డి తహసీల్దార్ హిమబిందు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను అభినందించి, జిల్లా స్థాయి పోటీల్లోనూ ప్రతిభ కనబరచాలని ఆకాంక్షించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నళినీదేవి మాట్లాడుతూ విద్యార్థుల విజయంపై హర్షం వ్యక్తం చేశారు. గైడ్ టీచర్‌గా వ్యవహరించిన విజయకుమారితో పాటు విజయం సాధించిన విద్యార్థులను, ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు. విద్యార్థులు భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.



కోటగిరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ బాలల దినోత్సవం, వేడుకలు..

- కిడ్స్ కోటగిరి ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ సొసైటీ, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కోటగిరి ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులచే వేడుకలు.

కోటగిరి, నవంబర్ 13, ప్రజా జ్యోతి.

కోటగిరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ బాలల దినోత్సవం వేడుకలు జిల్లా పరిషత్ పరిషత్ ఉన్నత పాఠశాల కోటగిరి ఆవరణలో, కిడ్స్ ఆధ్వర్యంలో ,శుక్రవారం రోజున మధ్యాహ్నం 2 గంటల నుండి మండల విద్యాధికారి ఎన్. శ్రీనివాసరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, పి ఆర్ టి యు మాజీ ప్రధాన కార్యదర్శి, బర్ల సాయిలు, ఉపాధ్యాయ బృందం, కిడ్స్ అధ్యక్షులు పోలా విట్టల్ రావు, కార్యదర్శి, కే ప్రభాకర్ రావు. కోశాధికారి బర్ల రవి, సభ్యులు బర్ల సత్యనారాయణ, గర్దాస్ గంగాధర్ , తోట శ్రీకాంత్ ,ముఖ్య సలహాదారులు యేముల గంగారం , తదితర సభ్యులు, పాల్గొన్నారు. ముఖ్యఅతిథిగా బర్ల మధుకర్ గ్రామ సర్పంచ్ కోటగిరి గారు హాజరైనారు. కార్యక్రమాన్ని నిర్దేశించి వారు పాఠశాల ఉపాధ్యాయులను బాలలందరిని ప్రశంసించినారు. ఈ సందర్భంగా విద్యార్థులచే వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. వివిధ కార్యక్రమాలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బాలల దినోత్సవ సందర్భంగా బహుమతులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఆర్థిక సహాయం అందించిన. నర్సయ్య. న్యూ వెంకటేశ్వర జనరల్ స్టోర్ , పాత బస్టాండ్ బోధన్ వారికి స్టేజి పైన ఘనంగా సన్మానం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు అధ్యాపకులు కిడ్స్ బృంద సభ్యులు తదితరులు పాల్గొన్నారు.





దేవి హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం

ఎల్లారెడ్డి, నవంబర్ -13(ప్రజా జ్యోతి)

ఎల్లారెడ్డి పట్టణంలో దేవి హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించినట్లు హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ మహిపాల్ తెలిపారు.ఈ శిబిరంలో గైనకాలజిస్ట్, జనరల్ ఫిజీషియన్ ఆధ్వర్యంలో ఉచిత ఓపీ సేవలు అందించారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు, ఇంజెక్షన్లు అందించడంతో పాటు షుగర్ పరీక్షలు నిర్వహించి, షుగర్ టాబ్లెట్లు, బీపీ మందులు పంపిణీ చేశారు. ఎల్లారెడ్డి పట్టణం, గ్రామీణ ప్రాంతాల ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై ఈ ఉచిత వైద్య సేవలను సద్వినియోగం చేసుకున్నారాని అన్నారు .ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్, జిల్లా కాంగ్రెస్ కమిటీ మెడికల్ ఉ హెల్త్ వింగ్ చైర్మన్ డా. యశ్వంత్ రామచంద్ర, మున్సిపల్ కమిషనర్, వైస్ చైర్మన్ మత్తమల భాగ్యవతి, మున్సిపల్ కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, మున్సిపల్ మేనేజర్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.





బాలల దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు బహుమతులు

చిన్న మల్లారెడ్డి పాఠశాలలో ఎన్ డి సి సి బి బ్యాంక్ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం

కామారెడ్డి రూరల్, నవంబర్ 13 (ప్రజాజ్యోతి)

విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసి, వారిని ప్రోత్సహించడమే లక్ష్యంగా ఎన్ డి సి సి బి కామారెడ్డి బ్రాంచ్ ఆధ్వర్యంలో బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని చిన్న మల్లారెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (జెడ్ పి ఎచ్ ఎస్)లో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థినీ, విద్యార్థులకు ఎన్ డి సి సి బి బ్యాంక్ తరపున బహుమతులు అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ మేనేజర్ కె. రాకేష్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాల్లోనూ ప్రతిభ కనబరచాలని, ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకొని వాటి సాధనకు కృషి చేయాలని ఆకాంక్షించారు. విద్యార్థుల భవిష్యత్తుకు విద్యతో పాటు క్రమశిక్షణ, పట్టుదల ఎంతో అవసరమని పేర్కొన్నారు. విద్యార్థులను ప్రోత్సహించే ఇలాంటి కార్యక్రమాలు వారిలో మరింత ఉత్సాహాన్ని, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని ఉపాధ్యాయులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు సాయి రెడ్డి, సాయా గౌడ్, నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.





గడ్కోల్ గ్రామంలో మాల సంఘం భవన నిర్మాణానికి భూమిపూజ కార్యక్రమం

సిరికొండ మండల కేంద్రంలోని గౌరవ నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి సహకారంతో రూ. 4 లక్షల నిధులతో గడ్కోల్ గ్రామంలో మాల సంఘం భవన నిర్మాణానికి ఈరోజు భూమిపూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డీసీసీ ప్రధాన కార్యదర్శి వెల్మ భాస్కర్ రెడ్డి చేతుల మీదుగా భూమిపూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గడ్కోల్ గ్రామ సర్పంచ్ లతా శంకర్, ఉపసర్పంచ్ సంపత్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు గంగారెడ్డి, ,భానుచందర్ రెడ్డి, గంగాధర్ , లింగన్న, జై భాస్కర్ , హేమంత్,మాజీ సర్పంచ్ పోసాన్న, గంగాధర్, నిజామాబాద్ రూరల్ యూత్ అధ్యక్షులు మహేందర్, జిల్లా కాంగ్రెస్ పార్టీ బంజారా సీనియర్ నాయకులు సంతోష్ నాయక్, తలారి శ్రీనివాస్, విజయ్, మనోజ్, అన్వేష్ గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కట్టగవస్కర్ నౌసీలాల్ తదితరులు పాల్గొన్నరు



విద్యార్థులు ప్రశ్నించే తత్వాన్ని, పరిశీలనా నైపుణ్యాలను పెంపొందించుకోవాలి - ప్రిన్సిపాల్ ఆర్. నర్సయ్య



సిరికొండ, ప్రజా జ్యోతి

సిరికొండ మండల కేంద్రంలోని సత్యశోధక్ పాఠశాలలో ఘనంగా చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ సైన్స్ టాలెంట్ టెస్ట్విద్యార్థులు ప్రశ్నించే తత్వాన్ని, పరిశీలనా నైపుణ్యాలను, శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించుకోవాలని సత్యశోధక్ పాఠశాల ప్రిన్సిపాల్, జనవిజ్ఞాన వేదిక జిల్లా సలహాదారు ఆర్. నర్సయ్య అన్నారు.జనవిజ్ఞాన వేదిక మరియు సమగ్ర శిక్షా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న చెకుముకి సైన్స్ సంబరాలు – 2026లిలో భాగంగా శుక్రవారం సత్యశోధక్ పాఠశాలలో టాలెంట్ టెస్ట్ ను ఘనంగా నిర్వహించారు.ముందుగా చెకుముకి సైన్స్ సంబరాలు – 2026 గోడ ప్రతులను, కరపత్రాలను ప్రిన్సిపాల్ ఆర్. నర్సయ్య ఉపాధ్యాయులతో కలిసి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. “ప్రజల కోసం, ప్రగతి కోసం, శాంతి కోసం, దేశం కోసం, స్వావలంబన కోసం మరియు పర్యావరణ పరిరక్షణ కోసం సైన్స్ అనే నినాదాల స్ఫూర్తితో విద్యార్థుల్లో సైన్స్ పట్ల ఆసక్తిని కలిగించడం, పరిశీలనా శక్తిని పెంచడం, శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చడం, సృజనాత్మకతను పెంపొందించడం, వారిలో దాగి ఉన్న అంతర్గత శక్తులను వెలికితీయడమే జనవిజ్ఞాన వేదిక ముఖ్య ఉద్దేశమన్నారు. విద్యార్థులకు శాస్త్రీయ దృక్పథం అత్యంత అవసరమని, నిత్య జీవితంలో ఎదురయ్యే ప్రతి అంశాన్ని గుడ్డిగా నమ్మకుండా, ప్రశ్నించడం, పరిశీలించడం, నిరూపణ చేయడం ద్వారానే నిజాన్ని తెలుసుకోగలమని విద్యార్థులకు వివరించారు. మూఢనమ్మకాల నిర్మూలనకు, అంధ విశ్వాసాలను తొలగించి సమాజంలో చైతన్యం తీసుకురావడానికి విజ్ఞాన శాస్త్రం ఎంతగానో దోహదపడుతుందని, నేటి ఆధునిక సమాజ పురోగతికి సైన్స్ మూలస్తంభమని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.



అనారోగ్యంతో చికిత్స పొందుతున్న సర్పంచ్ కు ఆర్థిక సహాయం

- మానవత్వం చాటుకున్న ఉపసర్పంచ్ వార్డ్ మెంబర్ల ఫోరమ్.

రెంజల్, నవంబర్ 13(ప్రజాజ్యోతి):

రెంజల్ మండలంలోని కిసాన్ తాండ గ్రామ సర్పంచ్ మలోత్ విజయ నాయక్ ఆరోగ్య సమస్యలతో హైదరాబాద్లోని ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ విషయాన్ని తెలుసుకున్న ఉప సర్పంచ్ల ఫోరం మరియు వార్డ్ మెంబర్ల ఫోరమ్ సభ్యులు మానవత దృక్పథం తో మాలోత్ విజయ నాయక్ ఆరోగ్యం మెరుగు కొరకు ఇరవై ఏడు వేల ఒక వంద రూపాయలు ఆర్థిక సహాయాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు.. ఈ సందర్భంగా ఉపసర్పంచ్ ల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏకార్ పాషా మండల అధ్యక్షులు సర్దార్ చరణ్ సింగ్ రాథోడ్, మాట్లాడుతూ మాలోత్ విజయ్ నాయక్ ప్రజలతో మమేకమై సత్సంబందలు పెంపొందించుకుంటూ అందరితో కలిసి మెలిసి ఉండేవారని గుర్తు చేశారు.అలాగే తన ఆరోగ్యం తొందరగా మెరుగుపడి ప్రజలకు మరిన్ని సేవలు అందించాలని భగవంతుని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచుల ఫోరం ఉపాధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, వార్డు సభ్యుల ఫోరం మండల అధ్యక్షులు సయ్యద్ ఇస్మాయిల్, వార్డు సభ్యులకు మండల ఉపాధ్యక్షులు ఎన్. రమేష్, జి. నవీన్, ఉప సర్పంచ్ మద్దూర్ నాగేష్, వార్డు సభ్యులు సద్దాం హైమద్, తదితరులు ఉన్నారు.



ఆరోగ్యానికి నడకే మహాభాగ్యం!







నడక పట్ల ఉత్సాహం చూపుతున్న గ్రామీణ ప్రాంత వాస్తవ్యులు

ఆరోగ్యంపై పెరుగుతున్న అవగాహన..

రోజువారీ జీవితంలో నడకకు ప్రాధాన్యత

ప్రజాజ్యోతి,ఏర్గట్ల:

ప్రస్తుత ఉరుకుల పరుగుల జీవితంలో ఆరోగ్యాన్ని కాపాడుకోవడం ప్రతి ఒక్కరికీ సవాల్గా మారుతోంది. మారుతున్న జీవనశైలి, ఆహారపు అలవాట్లు, శారీరక శ్రమ తగ్గడం వల్ల అనేక అనారోగ్య సమస్యలు ఎదురవుతున్నాయి. ఈ నేపథ్యంలో ఆరోగ్య పరిరక్షణకు సులభమైన మార్గమైన నడకపై ప్రజల్లో ఆసక్తి పెరుగుతోంది.ఒకప్పుడు పట్టణాలకే పరిమితమైన మార్నింగ్ వాకింగ్ సంస్కృతి ప్రస్తుతం గ్రామీణ ప్రాంతాలకూ విస్తరిస్తోంది. పల్లెల్లో సైతం ఉదయం, సాయంత్రం వేళల్లో యువకులు, ఉద్యోగులు, వృద్ధులు రహదారులు, గ్రామ శివారు ప్రాంతాల్లో నడకకు ప్రాధాన్యత ఇస్తున్నారు. ఆరోగ్యంపై అవగాహన పెంచుకుంటూ నడక వల్ల కలిగే ప్రయోజనాలను తెలుసుకుంటున్నారు. రోజువారీ పనులతో పాటు కొంత సమయాన్ని వ్యాయామానికి కేటాయిస్తే ఆరోగ్యంగా ఉండవచ్చని భావిస్తున్నారు. ప్రతిరోజూ కనీసం 30 నిమిషాల పాటు నడవడం వల్ల గుండె ఆరోగ్యం మెరుగుపడటంతో పాటు రక్తపోటు, మధుమేహం, అధిక బరువు వంటి సమస్యల నియంత్రణకు దోహదపడుతుంది. నడక శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ప్రశాంతతను కూడా అందిస్తుంది. ఆరోగ్యమే మహాభాగ్యమని గుర్తిస్తున్న గ్రామీణ ప్రజలు నడకను తమ దైనందిన జీవితంలో భాగం చేసుకుంటున్నారు.నడకతో కలిగే గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది.రక్తపోటు నియంత్రణకు దోహదపడుతుంది. మధుమేహం నియంత్రణకు సహాయపడుతుంది. అధిక బరువు తగ్గడానికి తోడ్పడుతుంది. ఎముకలు, కండరాలకు బలాన్నిస్తుంది. మానసిక ఒత్తిడిని తగ్గిస్తుంది.నిద్ర నాణ్యతను మెరుగుపరుస్తుంది.శరీరానికి చురుకుదనాన్ని అందిస్తుంది.

నడకపై పలువురి అభిప్రాయాలు

1. ఎట్టేం పురుషోత్తం యాదవ్ -- ఉపాధ్యాయుడు

నేటి జీవనశైలిలో ప్రతి ఒక్కరూ ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వాలి. ముఖ్యంగా ఉద్యోగులు, ఉపాధ్యాయులు రోజంతా కూర్చుని పనిచేయడం వల్ల శారీరక శ్రమ తగ్గుతోంది. ప్రతిరోజూ కొంత సమయం నడకకు కేటాయిస్తే శరీరానికి చురుకుదనం లభించడంతో పాటు ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు. చిన్న వయస్సు నుంచే పిల్లలకు కూడా వ్యాయామం, నడక అలవాటు చేయాలి.

2. లిశంకర్ -- సీనియర్ సిటిజన్.

వయస్సు పెరిగినా ఆరోగ్యంగా, చురుగ్గా ఉండాలంటే నడక ఎంతో అవసరం. వయోవృద్ధులు తమ శారీరక సామర్థ్యానికి అనుగుణంగా ప్రతిరోజూ నడవడం అలవాటు చేసుకోవాలి. నడక వల్ల శరీరం తేలికగా ఉండటంతో పాటు మనసుకు ఉల్లాసం కలుగుతుంది. ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలి.

3. శ్రీరాముల శ్రీనివాస్ -- రిటైర్డ్ కండక్టర్

ఉద్యోగ విరమణ తర్వాత కూడా ఆరోగ్యాన్ని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత. వయస్సుతో సంబంధం లేకుండా ప్రతిరోజూ నడకకు సమయం కేటాయించాలి. ఉదయం లేదా సాయంత్రం ప్రశాంతమైన వాతావరణంలో నడవడం వల్ల శారీరకంగా, మానసికంగా ఉత్సాహంగా ఉండవచ్చు. ఆరోగ్యమే నిజమైన సంపద అని, నడకను ప్రతి ఒక్కరూ తమ దైనందిన జీవితంలో భాగం చేసుకోవాలి.ఆరోగ్యమే నిజమైన సంపద.. నడకే ఆరోగ్యానికి తొలి మెట్టు!

భక్తజన సందోహం మధ్య

రెండు రోజుల పాటు నర్సన్నపల్లిలో ఆధ్యాత్మిక సందడి..

వైభవంగా శివపార్వతుల కల్యాణం

ఇతర గ్రామాల నుంచి భారీగా తరలివచ్చిన భక్తులు..

స్వామివారి ఊరేగింపు, మహా అన్నదానం

శరభేశ్వర స్వామి ఆలయ ప్రథమ వార్షికోత్సవం

కామారెడ్డి రూరల్, నవంబర్ 13 (ప్రజాజ్యోతి)

కామారెడ్డి మండలం నర్సన్నపల్లి గ్రామంలో శ్రీ శరభేశ్వర స్వామి ఆలయ ప్రథమ వార్షికోత్సవం, విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా ముగిశాయి. రెండు రోజుల పాటు నిర్వహించిన ఈ ఆధ్యాత్మిక వేడుకలు గ్రామాన్ని భక్తిపారవశ్యంలో ముంచెత్తాయి. ఆలయ ప్రథమ వార్షికోత్సవం కావడంతో నిర్వాహకులు ప్రత్యేక ఏర్పాట్లు చేసి ఉత్సవాలను అత్యంత ఘనంగా నిర్వహించారు. నర్సన్నపల్లి గ్రామంతో పాటు చుట్టుపక్కల పలు గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు.

వేదమంత్రాలు.. మంగళవాయిద్యాలు.. ప్రత్యేక పూజలు

వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని ఆలయాన్ని రంగురంగుల విద్యుత్ దీపాలు, పూల అలంకరణలతో సుందరంగా తీర్చిదిద్దారు. రెండు రోజుల పాటు స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు, పూజా కార్యక్రమాలు నిర్వహించారు. వేదపండితుల మంత్రోచ్ఛారణలు, మంగళవాయిద్యాల నడుమ ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకుంది. స్వామివారి ఊరేగింపును భక్తుల కోలాహలం మధ్య వైభవంగా నిర్వహించారు.

శివపార్వతుల కల్యాణం.. పోటెత్తిన భక్తజనం

మహోత్సవాల్లో ప్రధాన ఆకర్షణగా నిలిచిన శ్రీ శివపార్వతుల కల్యాణ మహోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ పవిత్ర వేడుకను తిలకించేందుకు ఇతర గ్రామాల నుంచి సైతం భక్తులు భారీగా తరలివచ్చారు. హరహర మహాదేవ, శంభో శంకర నామస్మరణలతో ఆలయ పరిసరాలు మార్మోగాయి. భక్తులు స్వామివారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. కల్యాణ మహోత్సవాన్ని కనులారా వీక్షించిన భక్తులు భక్తిపారవశ్యంలో మునిగిపోయారు.

భక్తులకు మహా అన్నదానం.. సేవాభావం చాటిన ఆలయ కమిటీ

మహోత్సవాలకు విచ్చేసిన భక్తుల కోసం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. వివిధ గ్రామాల నుంచి వచ్చిన భక్తులు పెద్ద సంఖ్యలో అన్నప్రసాదాన్ని స్వీకరించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేశారు. రెండు రోజుల పాటు పూజలు, కల్యాణోత్సవం, ఊరేగింపు, అన్నదాన కార్యక్రమాలతో నర్సన్నపల్లి గ్రామం పండుగ వాతావరణాన్ని తలపించింది.

ఐక్యతకు ప్రతీకగా ప్రథమ వార్షికోత్సవం

ఆలయ ప్రథమ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని గ్రామస్తులు, ఆలయ కమిటీ సభ్యులు సమష్టిగా కృషి చేసి వేడుకలను విజయవంతం చేశారు. గ్రామ ప్రజల ఐక్యతకు, భక్తిభావానికి ఈ ఉత్సవాలు నిదర్శనంగా నిలిచాయి. ఇతర గ్రామాల నుంచి కూడా భక్తులు గణనీయంగా హాజరుకావడంతో ఆలయ పరిసరాలు జనసందోహంతో కిటకిటలాడాయి. రెండురోజుల పాటు కొనసాగిన మహోత్సవాలు భక్తుల హృదయాల్లో చిరస్మరణీయంగా నిలిచాయి.

పాల్గొన్న ప్రముఖులు, ఆలయ కమిటీ సభ్యులు

ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి, ఉపాధ్యక్షుడు వెంకట్రాజయ్య, కార్యదర్శి రాసమల్ల శ్రీను, కోశాధికారి ధ్యాప హనుమాన్లు, గ్రామ సర్పంచ్





రాసమల్ల రవి, ఉపసర్పంచ్ ధ్యాప రాజశేఖర్, సలహాదారులు ధ్యాప రాజు, అంజయ్య, నర్సింలు, చందన రమేష్, రామ్ రెడ్డి, వడ్డే బాలయ్య, ఏలూరి నర్సింలు, సంగిశెట్టి నరసింహులు, చిదుర భూపాల్ రెడ్డి, ధ్యాప శ్రీనివాస్, అల్లే సంతోష్, రాసమల్ల భూమయ్య, ఏలూరి స్వామి తదితరులు పాల్గొన్నారు.

కనీస, గరిష్ట మద్దతు ధరల మధ్య తేడా తెలియని అజ్ఞాని రూరల్ ఎమ్మెల్యే

- మద్దతు ధర బోనస్ తో కలిపి క్వింటాల్ కు రైతులకు రూ. 3,500 దక్కేలా చూడాలి - బీజేపీ జిల్లా అధ్యక్షులు దినేష్ కులాచారి

నిజామాబాద్ ప్రతినిధి, నవంబర్ 13 (ప్రజాజ్యోతి) :

రైతులు తమ పంటకు కనీస ధర దక్కడం లేదని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి దగ్గరికి వెళితే ఎంఎస్ పీ(మద్దతు ధర) కన్నా ఎక్కువగానే వస్తోంది కదా' అంటూ బాధ్యతారాహిత్యంగా మాట్లాడటం శోచనీయం, కనీస, గరిష్ట మద్దతు ధరల మధ్య తేడా తెలియని అజ్ఞాని రూరల్ ఎమ్మెల్యే అని బీజేపీ జిల్లా అధ్యక్షులు దినేష్ కులాచారి ఎద్దేవా చేశారు. బీజేపీ జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు దినేష్ కులాచారి మాట్లాడుతూ ఇందూరు జిల్లాలో ఈ వానాకాలం సీజన్‌లో 5.35 లక్షల ఎకరాల్లో వరి పంటను సాగు చేయడం జరిగిందన్నారు. ఈసారి దిగుబడి ఆశాజనకంగా ఉండి రికార్డు స్థాయిలో 12 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం వస్తుందని అధికారులు అంచనా వేయడం జరిగిందని తెలిపారు. బాన్సువాడ, బోధన్ నియోజకవర్గాల్లో పూర్తిగా ఆర్మూర్ సహా జిల్లాలోని మిగతా ప్రాంతాల్లో సగం వరకు (దాదాపు 50%) పంట కోతలు పూర్తయి రైతులు తమ పంటను ఇప్పటికే సుమారు 5 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని మిల్లర్లు, కమీషన్ ఏజెంట్లు, దళారులకు అమ్ముకున్నారు. ప్రారంభంలో పచ్చి సన్న వడ్లు క్వింటాల్‌కు రూ. 3,600 ధర పలకగా, ఇప్పుడు అమాంతం రూ. 2,700 కు పడిపోయింది. దీనివల్ల రైతులు తీవ్ర నష్టాలపాలవుతున్నారు. ఇంకా రైతుల వద్ద 7 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం నిల్వ ఉందన్నారు. గతంలో రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు కేంద్రాల ద్వారా కనీసం 8 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసేది. కానీ ఈసారి ప్రభుత్వం కొనుగోలు కేంద్రాల వద్ద కేవలం కొబ్బరికాయలు కొట్టి ఫొటోలకు ఫోజులిచ్చిందే తప్ప కనీస ఏర్పాట్లు చేయలేదు. రైతులకు అవసరమైన బస్తాలు, సుతిలి, ట్రాన్స్పోర్ట్ వంటి సదుపాయాలు కల్పించలేదని విమర్శించారు. ధాన్యం కొనుగోళ్లపై నిరంతరం సమీక్షలు చేయాల్సిన రాష్ట్ర ప్రభుత్వం, బాధ్యతను గాలికి వదిలేసిందని, రైతులకు సన్న వడ్లపై ఇస్తామన్న బోనస్‌ను ఎగవేసి తప్పించుకునే ప్రయత్నం చేస్తోందని, ప్రస్తుతం మార్కెట్‌లో వరి



బియ్యానికి విపరీతమైన డిమాండ్ ఉందన్నారు. ప్రభుత్వ మద్దతు ధర రూ. 2,460కి తోడు, రైతుల డిమాండ్ మేరకు రూ. 3,000 వరకు ధర కల్పించి.. దానికి రూ. 500 బోనస్ కలిపి మొత్తం రూ. 3,500 కు పైగా రైతులకు దక్కేలా చూడాలని, ప్రభుత్వం వెంటనే పూర్తిస్థాయిలో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ విలేకరుల సమావేశంలో నూతుల శ్రీనివాస్ రెడ్డి, బిలోజీ నాయక్, బొబ్బలి వేణు గోపాల్, పద్మరెడ్డి, నరేష్, అమంద్ విజయ్ కృష్ణ, ఎర్రం సుదీర్, బద్దం కిషన్, ఓం సింగ్, గంగారెడ్డి, వంశీ గౌడ్, శంకర్ రెడ్డి, రాజేశ్వర్, అనంద్, జగన్ రెడ్డి, అన్నం గోపి, బట్టురాఘవేందర్, మల్కాయ్ మహేందర్, మఠం పవన్ సుందర్ సింగ్ రాథోడ్, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు స్టేషనరి పంపిణీ

నిజామాబాద్ ప్రతినిధి, నవంబర్ 13 (ప్రజాజ్యోతి) :

జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు బెన్సన్ రాజు ఆధ్వర్యంలో రూరల్ నియోజకవర్గంలోని గూపన్ పల్లి డివిజన్ లో గల ప్రాథమిక పాఠశాలలో బాలల దినోత్సవం ను జరిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాట్ పల్లి నగేష్ రెడ్డి విచ్చేసి జవహర్ లాల్ నెహ్రూ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళ్ళర్పించారు. ఈ సందర్భంగా నగేష్ రెడ్డి మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుడు, ఆధునిక భారతదేశ నిర్మాణానికి పునాదులు వేసిన గొప్ప వ్యక్తి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ అని కొనియడారు. దేశ స్వాతంత్ర్యం కోసం నెహ్రూ చేసిన పోరాటం, ప్రజాస్వామ్య విలువల పట్ల ఆయనకు ఉన్న నిబద్ధత, విద్యా, శాస్త్ర సాంకేతిక రంగాల అభివృద్ధికి ఆయన అందించిన కృషి భారత చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని పేర్కొన్నారు. చాచా నెహ్రూ పిల్లలను ఎంతో ప్రేమించేవారని, అందుకే ఆయన జన్మదినమైన నవంబర్ 14వ తేదీని బాలల దినోత్సవంగా జరుపుకుంటామని తెలిపారు. ఆయన ఆశయాలైన లౌకికవాదం, సమానత్వం, ప్రజాస్వామ్యం, సామాజిక న్యాయం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని అన్నారు. నెహ్రూ చూపించిన మార్గంలో నడుస్తూ దేశ ఐక్యత, సమగ్ర అభివృద్ధి, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కాంగ్రెస్ నాయకులు పిలుపునిచ్చారు. పుట్టినరోజును బాలల దినోత్సవంగా జరుపుకుంటామని, ఈ దేశానికి స్వాతంత్రం తెచ్చిన వారిలో ముఖ్య పాత్ర వహించారన్నారు.ఈ సందర్భంగా 150 పిల్లలకు స్టేషనరి అందించారు. ఈ కార్యక్రమంలో ఎస్టీ సెల్ అధ్యక్షులు యాదగిరి, డీసీసీ జనరల్ సెక్రటరీ బున్నే రవి, హెడ్ మాస్టర్ రమా దేవి,వీడీసీ అధ్యక్షులు శేఖర్, ఏఎంసీ డైరెక్టర్ నరేందర్, డీసీసీ సెక్రటరీ దుడ్డు సందీప్, 3వ డివిజన్ జనరల్ సెక్రటరీ శ్యామ్, చందు, ముజాఈద్, 3వ డివిజన్ సెక్రటరీ మంగలి పోతన్న, ఖయ్యుమ్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.



ప్రభుత్వ ఆసుపత్రులలో పనిచేస్తున్న కార్మిక సమస్యలు పరిష్కరించాలి

నిజామాబాద్ ప్రతినిధి, నవంబర్ 13 (ప్రజాజ్యోతి) :

నిజామాబాద్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి ఎదుట తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ అనుబంధం) ఆధ్వర్యంలో శుక్రవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా అధ్యక్షులు పి.సుధాకర్ మాట్లాడుతూ జిజిహెచ్ ఆసుపత్రి మరియు జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రులలో పనిచేస్తున్న శానిటేషన్, పేషంట్ కేర్, సెక్యూరిటీ సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యలు వెంటనే పరిష్కరించాలని, థర్డ్ పార్టీ, కాంట్రాక్ట్ విధానాన్ని రద్దు చేసి కార్పోరేషన్ ఏర్పాటు చేయడంతో పాటు కార్మికులందరికీ సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని, ఆసుపత్రు లలో కార్మికుల సంఖ్యను పెంచాలని ఈనెల 12 నుండి 28 వరకు నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తున్నా మన్నారు. సమస్యలను పరిష్కారం చేయకపోతే సమ్మె నిర్వహించక తప్పదని అన్నారు. ఈ ధర్నా కార్యక్రమంలో యూనియన్ నాయకులు భాగ్యలక్ష్మి, హైమది, స్వరూప, సాయి తదితర కార్మికులు పాల్గొన్నారు.

తూంపల్లి గ్రామానికి చెందిన యువకులు కాంగ్రెస్ లో చేరిక

సిరికొండ మండల కేంద్రంలోనితుంపల్లి గ్రామానికి చెందిన బీ.సన్ని, నరేష్, అనే యువకులు బీఆర్ఎస్ మరియు బీజేపీ పార్టీలను వీడి, కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై డీసీసీ ప్రధాన కార్యదర్శి వెల్మ భాస్కర్ రెడ్డి గారి సమక్షంలో వారు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు. నిజామాబాద్ రూరల్ యూత్ అధ్యక్షులు తుంపల్లి మహేందర్ ఆధ్వర్యంలో, తుంపల్లి గ్రామ సర్పంచ్ రాజేందర్, ఉప సర్పంచ్ శ్రీకాంత్ , గ్రామ శాఖ అధ్యక్షులు హరీష్ గౌడ్ , లక్ష్మణ్, గడ్కోల్ సర్పంచ్ లతా శంకర్, ఉపసర్పంచ్ సంపత్ రెడ్డి, భానుచందర్ రెడ్డి, గంగారెడ్డి,గడ్డమిద తండా సర్పంచ్ కేతావత్ రామ్ సింగ్, మెట్టుమారి తండా సర్పంచ్ కేతావత్ తిరుపతి, సర్పంచ్ తండా సర్పంచ్ మాలావత్ శోభ జీవన్ వర్జన్ తండా సర్పంచ్ బనావత్ మోజిరాం, రవి నాయక్ సర్పంచ్, గోప్య నాయక్ తండా సర్పంచ్ మంజుల సంతోష్, కాంగ్రెస్ పార్టీ బంజారా సీనియర్ నాయకులు సంతోష్ నాయక్, మాజీ ఎంపీటీసీ నౌసి లల్,పాకాల గ్రామ శాఖ అధ్యక్షులు బనావత్ సంతోష్, పాకాల సర్పంచ్ బాలు,ూ×దీదీూ మండల అధ్యక్షులు రూప్‌సింగ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



బీబీపేటలో అట్టహాసంగా 70వ రాష్ట్రస్థాయి హాకీ టోర్నమెంట్ ప్రారంభం

క్రీడాకారుల్లో దాగివున్న ప్రతిభను వెలికితీయడమే లక్ష్యం

తిమ్మయ్య గారి సుభాష్ రెడ్డి

కామారెడ్డి రూరల్, నవంబర్ 13 (ప్రజాజ్యోతి)

బీబీపేట మండల కేంద్రంలోని తిమ్మయ్య గారి సుశీల నారాయణరెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 70వ రాష్ట్రస్థాయి హాకీ టోర్నమెంట్ అట్టహాసంగా ప్రారంభమైంది. క్రీడాకారుల కేరింతలు, అతిథుల సందడి మధ్య ప్రారంభోత్సవ వేడుకలు వైభవంగా సాగాయి. పాఠశాల ప్రధానోపాధ్యాయులు మూల రవీంద్రారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి తిమ్మయ్య గారి సుభాష్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై క్రీడాజ్యోతిని వెలిగించి టోర్నమెంట్‌ను లాంఛనంగా ప్రారంభించారు.

మారుమూల పాఠశాలకు రాష్ట్రస్థాయి గుర్తింపు

ఈ సందర్భంగా సుభాష్ రెడ్డి మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థుల్లో అపారమైన క్రీడా ప్రతిభ దాగి ఉందని, దానిని వెలికితీసి రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించేలా ప్రోత్సహించడమే తమ లక్ష్యమని తెలిపారు. మారుమూల ప్రాంతమైన బీబీపేట ప్రభుత్వ పాఠశాలను రాష్ట్రస్థాయి టోర్నమెంట్ నిర్వహణకు ఎంపిక చేయడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. విద్యార్థుల భవిష్యత్తు, శ్రేయస్సు కోసం ఎంత ఖర్చు చేయడానికైనా వెనుకాడబోమని స్పష్టం చేశారు. రాబోయే రోజుల్లో మరిన్ని ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

రంగారెడ్డి -- నిజామాబాద్ జట్ల మధ్య తొలి పోరు

అనంతరం రంగారెడ్డి జిల్లా, నిజామాబాద్ జిల్లా జట్ల మధ్య ప్రారంభ మ్యాచ్ నిర్వహించారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి తరలివచ్చిన క్రీడాకారులు తమ ప్రతిభను ప్రదర్శించేందుకు ఉత్సాహంగా సిద్ధమయ్యారు. ఈ టోర్నమెంట్ గ్రామీణ ప్రాంత విద్యార్థులకు మంచి వేదికగా నిలుస్తుందని పలువురు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి మల్లికార్జున్, టోర్నమెంట్ పరిశీలకులు నిరంజన్ గౌడ్, హాకీ అసోసియేషన్ అధ్యక్షులు నీలం లింగం, ఎస్‌జీఎఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఈద శ్రీధర్, సర్పంచ్ ఏదుల్లా సాత్విక సాయినాథ్, భిక్కనూరు ఏఎంసీ చైర్మన్ పాత రాజు, బీబీపేట పీఏసీఎస్ చైర్మన్ సుతారి రమేష్, మండల ప్రత్యేక అధికారి శ్రీనివాస్, తహసీల్దార్ గంగాసాగర్, ఎంపీడీవో మైలారం గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.



మాతృ మరణాలను తగ్గించండి

నిజామాబాద్ ప్రతినిధి, నవంబర్ 13 (ప్రజాజ్యోతి) :

జిల్లా వైద్య ఆరోగ్యశాఖలోని మాత శిశు ఆరోగ్యం విభాగం ఆధ్వర్యంలో డిఎంహెచ్ఓ కార్యాలయంలోని సమావేశా మందిరంలో మాత శిశు మరణాలపై సమీక్ష నిర్వహించారు.ఈ సమావేశంలో మూడు పీహెచ్సీల దుబ్బ, కల్లెడ, అర్సపల్లి మాతృ మరణాలపై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా పైత్య ఆరోగ్య శాఖ అధికారిని డా. రాజశ్రీ మాట్లాడుతూ ప్రసవాల కోసం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, సామాజిక ఆరోగ్య కేంద్రాలు , ఏరియా ఆసుపత్రిలు, ప్రభుత్వ సాధరన ఆసుపత్రికి వచ్చే గర్భిణీ స్త్రీలకు, నమోదు చేసుకొని నాణ్యమైన సేవలు , అందించాలన్నారు. ప్రమాదకర లక్షణాలను ముందుగానే గుర్తించాలని, రక్తహీనతను, హైపర్ టెన్షన్, హెక్లాం సీయా ను, ఎడిమాను, పి పి హెచ్ ను మొదల గు లక్షణాలను ముందుగానే గుర్తించి తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ విద్య, డి ఐ ఓ డాక్టర్ అశోక్,డాక్టర్ శివ శంకర్ ,డాక్టర్ సుస్మిత అసిస్టెంట్ ప్రొఫెసర్, డాక్టర్ ఉమా, డాక్టర్ కీర్తి, డాక్టర్ శిఖరా, డాక్టర్ అనిల్ కుమార్, డాక్టరు సుసేన, డాక్టర్ అజ్మతున్నిసా, డాక్టర్ ప్రకాష్, ఎస్ ఓ రాజేశ్వర్, డిహెచ్ఇ ఘన్పూర్ వెంకటేశ్వర్లు , వివిధ పిఎస్సి లో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



రాష్ట్రస్థాయి సాహిత్య పోటీల్లో ఏర్గట్ల విద్యార్థుల సత్తా..

గేయ రచనలో ద్వితీయ బహుమతి..

కథా రచనలో ప్రోత్సాహక బహుమతి

ప్రజాజ్యోతి, ఏర్గట్ల,నవంబర్ 14

బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని తెలంగాణ సాహిత్య అకాడమీ, హైదరాబాద్ నిర్వహించిన రాష్ట్రస్థాయి సాహిత్య పోటీల్లో ఏర్గట్ల విద్యార్థులు ప్రతిభ చాటి బహుమతులు సాధించారు.గేయ రచన విభాగంలో పదో తరగతి విద్యార్థిని నూనె శ్రీనిధి 'తెలంగాణ తల్లి గొప్పతనం' అనే అంశంపై గేయం రచించి రాష్ట్రస్థాయి ద్వితీయ బహుమతి సాధించింది. అలాగే కథా రచన విభాగంలో తొమ్మిదో తరగతి విద్యార్థి పెరక రాజేష్ 'వేప పువ్వు బెల్లం' అనే కథ రాసి ప్రోత్సాహక బహుమతికి ఎంపికయ్యాడు.వీరికి త్వరలో





హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో నిర్వహించనున్న బహుమతి ప్రదానోత్సవ కార్యక్రమంలో తెలంగాణ సాహిత్య అకాడమీ ప్రధాన కార్యదర్శి బాలాచారి, ఇతర ప్రముఖుల చేతుల మీదుగా నగదు బహుమతి, జ్ఞాపిక, ప్రశంసాపత్రం అందజేయనున్నట్లు తెలుగు పండితులు ప్రవీణ్ శర్మ తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీల్లో బహుమతులు సాధించిన విద్యార్థులను పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు కొమరగిరి కృష్ణాచారి, గ్రామ సర్పంచ్ ఉపేందర్ రెడ్డి, ఉపసర్పంచ్, గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు, ఉపాధ్యాయ బృందం అభినందించారు.

అంగన్వాడీ కేంద్రాల్లో సూపర్వైజర్ పద్మజ తనిఖీలు

విద్యార్థులను ఉదయం 9 గంటలకల్లా కేంద్రాలకు తీసుకురావాలి.

. ప్రభుత్వ మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలి

నిబంధనలు పాటించకపోతే కఠిన చర్యలు తప్పవు : సూపర్వైజర్ పద్మజ

కామారెడ్డి రూరల్, నవంబర్ 13 (ప్రజాజ్యోతి)



కామారెడ్డి మండలం నర్సన్న పల్లి పల్లి గ్రామంలోని రెండు అంగన్వాడీ కేంద్రాలను సూపర్వైజర్ పద్మజ శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కేంద్రాల్లో విద్యార్థుల హాజరు, ఆహార పంపిణీ, ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారం, ఇతర సౌకర్యాలను పరిశీలించారు.ఈ సందర్భంగా సూపర్వైజర్ పద్మజ మాట్లాడుతూ అంగన్వాడీ టీచర్లు ప్రతిరోజూ ఉదయం 9 గంటలలోపు విద్యార్థులను కేంద్రాలకు తీసుకురావాలని సూచించారు. అవసరమైతే విద్యార్థుల ఇళ్లకు వెళ్లి వారిని కేంద్రాలకు తీసుకురావాలని తెలిపారు. ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని, ప్రభుత్వం సరఫరా చేసే ప్రతి వస్తువును విద్యార్థులకు సక్రమంగా అందించాలని ఆదేశించారు.కొన్ని కేంద్రాలు ఉదయం 10:30 గంటలైనా ప్రారంభం కావడం లేదని తన దృష్టికి వచ్చిందని, ఇలాంటి నిర్లక్ష్యాన్ని సహించేది లేదని హెచ్చరించారు. మరోసారి ఇలాంటి ఘటనలు తన దృష్టికి వస్తే సంబంధిత సిబ్బందిపై షోకాజ్ నోటీసులు జారీ చేయడంతో పాటు కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.అనంతరం విద్యార్థుల ఎత్తు, బరువులను కొలిచి నమోదు చేశారు. పిల్లలకు అందించే ఆహారం, పోషకాహారం విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అంగన్వాడీ టీచర్లకు పలు సూచనలు చేశారు. నర్సన్న పల్లి గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాల నిర్వహణ బాగుందని సూపర్వైజర్ పద్మజ సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు యాదమ్మ, భాగ్యలక్ష్మి పాల్గొన్నారు.

సిరికొండ గడ్డమిద తండా గ్రామ శాఖ కాంగ్రెస్ అధ్యక్షులు వివాహ వేడుకకు ముఖ్య అతిథిగా హాజరైన డీసీసీ ప్రధాన కార్యదర్శి వెల్మ భాస్కర్ రెడ్డి

సిరికొండ మండల కేంద్రంలోని గడ్డమీద తాండ జిపి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వివాహ ఈ కార్యక్రమంలో నిజామాబాద్ రూరల్ యూత్ అధ్యక్షులు మహేందర్, గడ్డమిద తండా సర్పంచ్ కేతావత్ రామ్ సింగ్, మెట్టుమారి తండా సర్పంచ్ కేతావత్ తిరుపతి, సర్పంచ్ తండా సర్పంచ్ మాలావత్ శోభ జీవగడ్కోల్ సర్పంచ్ లతా శంకర్, ఉపసర్పంచ్ సంపత్ రెడ్డి, భానుచందర్ రెడ్డి, గంగారెడ్డి, వర్జన్ తండా సర్పంచ్ బనావత్ మోజిరాం, రవి నాయక్ సర్పంచ్, గోప్య నాయక్ తండా సర్పంచ్ మంజుల సంతోష్, కాంగ్రెస్ పార్టీ బంజారా సీనియర్ నాయకులు సంతోష్ నాయక్, మాజీ ఎంపీటీసీ నౌసి లల్, తుంపల్లి సర్పంచ్ రాజేందర్, ఉపసర్పంచ్ శ్రీకాంత్, గ్రామ శాఖ అధ్యక్షులు హరీష్ గౌడ్, లక్ష్మణ్ గౌడ్, పాకాల గ్రామ శాఖ అధ్యక్షులు బనావత్ సంతోష్, పాకాల సర్పంచ్ బాలు, మండల అధ్యక్షులు రూప్‌సింగ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



బాలల దినోత్సవం వేడుకల్లో విద్యార్థుల సందడి..
టీచర్లుగా మారిన చిన్నారులు







వెలికితీసేలా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు.

టీచర్లుగా మారిన విద్యార్థులు.. ప్రత్యేక ఆకర్షణ!

ఈ వేడుకల్లో భాగంగా విద్యార్థులు ఉపాధ్యాయుల పాత్రలను పోషించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ప్రధానోపాధ్యాయులుగా గణేష్, ఉపాధ్యాయులు కాత్యాయని , అబూబకర్, మనశ్వి, నందిత సాత్విక్ రిత్విక్ తదితర విద్యార్థులు తరగతి గదిలో టీచర్ల మాదిరిగా ప్రదర్శన ఇచ్చారు. పాఠాలు బోధించడం, విద్యార్థులకు సూచనలు చేయడం, ఉపాధ్యాయుల బాధ్యతలను నిర్వహించడం వంటి అంశాలను చక్కగా ప్రదర్శించి అందరినీ ఆకట్టుకున్నారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి కార్యక్రమాన్ని విజయవంతంగా కొనసాగించడం వేడుకలకు మరింత ప్రత్యేకతను తీసుకొచ్చింది.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామకృష్ణ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు, ఇతర అన్ని రంగాల్లోనూ ప్రతిభ కనబరచాలని సూచించారు. చిన్నతనం నుంచే ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకొని వాటి సాధనకు క్రమశిక్షణ, పట్టుదలతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఉపాధ్యాయుల బృందం వేద, రంజిత, జ్యోతి, మౌనిక మాట్లాడుతూ విద్యార్థులను ప్రోత్సహించే ఇలాంటి కార్యక్రమాలు వారిలో ఆత్మవిశ్వాసాన్ని, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని తెలిపారు. బాలల దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ వారి ఉజ్వల భవిష్యత్తుకు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామకృష్ణ, ఉపాధ్యాయులు, విద్యార్థుల తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొనడంతో బాలల దినోత్సవ వేడుకలు ఆనందోత్సాహాల మధ్య ఘనంగా ముగిశాయి.

ఎల్‌నినో ప్రభావంపై రైతులకు అవగాహన

నీటి పొదుపు.. విద్యుత్ ఆదాకు ప్రాధాన్యత ఇవ్వాలి

పందిరి తీగజాతి పంటల సాగు, ఇంకుడు గుంతల నిర్మాణంపై సూచనలు

ఎడపల్లి, నవంబర్ 13 (ప్రజాజ్యోతి):

ఎల్‌నినో ప్రభావంతో భవిష్యత్తులో వర్షపాతం తగ్గే అవకాశాలు ఉన్న నేపథ్యంలో రైతులు, గ్రామీణ ప్రజలు ముందస్తు జాగ్రత్తలు పాటించాలని అవగాహన కల్పించారు. ఇందులో భాగంగా మండలంలోని అంబం గ్రామంలో శుక్రవారం ఎల్‌నినో ప్రభావం, నీటి పొదుపు, విద్యుత్ ఆదా, పందిరి తీగజాతి పంటల సాగు, ఇంకుడు గుంతల నిర్మాణంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నీటి వనరులను పొదుపుగా వినియోగించుకోవాలని, అవసరానికి మించి నీటిని వృథా చేయవద్దని సూచించారు. తక్కువ నీటితో సాగు సాధ్యమయ్యే పందిరి తీగజాతి పంటలను ప్రోత్సహించాలని, వర్షపు నీటిని భూమిలోకి ఇంకేలా ఇంకుడు గుంతలను ఏర్పాటు చేసుకోవాలని వివరించారు. అలాగే విద్యుత్‌ను అవసరమైన మేరకే వినియోగిస్తూ ఆదా చేయాలని అవగాహన కల్పించారు. వాతావరణ మార్పుల నేపథ్యంలో నీరు, విద్యుత్‌ను పొదుపుగా వినియోగించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్. సాయిలు, ఎల్. పోశెట్టి, జి. రాజు, టి. సాయిలు, చి. రాజేందర్, టి. సర్సయ్య, టి. ప్రశాంత్, ఎం.డి. రషీద్, చి. మీన, జి. మనోజ్, ఎం. సమత, కె. రవి నాయక్, టి. సతీష్, సవిత హైబత్, ఆర్గుల పోశెట్టి తదితరులు పాల్గొన్నారు.



ఇస్రోజీవాడి ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

విద్యార్థులకు బహుమతుల ప్రదానం..

ఉపాధ్యాయుల పాత్రలో చిన్నారుల ప్రత్యేక ప్రదర్శన

కామారెడ్డి రూరల్, నవంబర్ 13 (ప్రజాజ్యోతి)

బాలలే భావి భారత పౌరులని, వారిలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసి ప్రోత్సహించడమే ఉపాధ్యాయుల ప్రధాన బాధ్యతని ఇస్రోజీవాడి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు పేర్కొన్నారు. బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం ఇస్రోజీవాడి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల (ఎంపీపీఎస్)లో బాలల దినోత్సవ వేడుకలను ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థినీ, విద్యార్థులను అభినందించి బహుమతులు అందజేశారు. విద్యార్థుల్లో చదువుపై ఆసక్తిని పెంపొందించడంతో పాటు వారిలోని సృజనాత్మకత, నాయకత్వ లక్షణాలను

వివాహ వేడుకకు హాజరైన ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డి

నిజామాబాదు రూరల్, సిరికొండ ప్రజా జ్యోతి

నిజామాబాద్ రూరల్ నియోజకవర్గ ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డి డిచ్ పల్లి మండలం స్థానిక బృందావన్ గార్డెన్ లో శుక్రవారం జరిగిన ఇందల్వాయి మండలం డొంకల్ గ్రామ సర్పంచ్ మరియు యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు రోహిత్ గౌడ్ సోదరుడు రాహుల్ వివాహ మహోత్సవంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా నూతన వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించారు.వైవాహిక జీవితం సుఖమయంగా సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు పొలసాని శ్రీనివాస్, సాయారెడ్డి, ఉమ్మాజి నరేష్, నవీన్, సుమన్ తదితరులు పాల్గొన్నారు



విద్యార్థులు దేశభక్తిని అలవర్చుకోవాలని

ఎల్లారెడ్డి, నవంబర్ -13(ప్రజా జ్యోతి)

విద్యార్థులు దేశభక్తిని అలవర్చుకోవాలని ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ తోట గాంధీ అన్నారు. శుక్రవారం ఎల్లారెడ్డి మోడల్ స్కూల్‌లో బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు దేశభక్తి గీతాలకు అనుగుణంగా అద్భుతమైన సాంస్కృతిక ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, కళలను ప్రతిబింబించే కార్యక్రమాలతో తమ ప్రతిభను చాటుకున్నారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపల్ తోట గాంధీ మాట్లాడుతూ బాలల దినోత్సవ ప్రాముఖ్యతను వివరించారు. పిల్లల్లో దాగి ఉన్న ప్రతిభను గుర్తించి ప్రోత్సహించాలని, విద్యతో పాటు క్రమశిక్షణ, సంస్కారం, దేశభక్తి అలవర్చుకోవాలని సూచించారు. ప్రతి విద్యార్థి ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకొని ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజశేఖర్, ప్రియదర్శిని, విద్యారమణ, జహంగీర్ తదితరులు తదితరులు పాల్గొన్నారు.



రాష్ట్రస్థాయి హాకీ పోటీలు ప్రారంభం

-ఉమ్మడి పది జిల్లాల జట్ల క్రీడాకారుల హాజరు

- క్రీడాకారులకు అండగా ఉంటాం తిమ్మయ్యగారి సుభాష్‌రెడ్డి

బీబీపేట్ (ప్రజా జ్యోతి) నవంబర్ 13

బీబీపేట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానం శుక్రవారం రోజున రాష్ట్రస్థాయి అండర్-14 బాలికల హాకీ పోటీలకు వేదికైంది. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 13 నుంచి 15వ తేదీ వరకు మూడు రోజుల పాటు ఈ పోటీలు నిర్వహించనున్నారు. తెలంగాణలోని ఉమ్మడి పది జిల్లాలకు చెందిన బాలికల జట్లు ఈ పోటీల్లో పాల్గొంటున్నాయి. అండర్-14 బాలికల హాకీ పోటీల ప్రారంభోత్సవం సందర్భంగా వివిధ జిల్లాల నుంచి వచ్చిన క్రీడాకారులు క్రీడా జ్యోతితో మైదానంలో మార్చ్‌పాస్ట్ నిర్వహించారు. అనంతరం ముఖ్య అతిథి తిమ్మయ్యగారి సుభాష్‌రెడ్డి క్రీడా జ్యోతిని వెలిగించి పోటీలను ప్రారంభించారు. స్వయంగా హాకీ స్టిక్ చేతపట్టి గోల్ చేసి క్రీడాకారిణులను మైదానంలోకి ఆహ్వానించారు. దీంతో మైదానంలో క్రీడా ఉత్సాహం వెల్లివిరిసింది. క్రీడాకారిణులు ఉత్సాహంగా పోటీల్లో పాల్గొనేందుకు సిద్ధమయ్యారు. శుక్రవారం నిర్వహించిన క్రీడా ఉత్సవాల ప్రారంభ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు మూల రవీందర్‌రెడ్డి అధ్యక్షత వహించగా, తిమ్మయ్యగారి సుభాష్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. బీబీపేట గ్రామ సర్పంచ్ ఎదుల్ల సాధ్విక సాయినాథ్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ శ్రవంతితో పాటు వివిధ శాఖల అధికారులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, వివిధ గ్రామాల సర్పంచులు పాల్గొన్నారు.పాఠశాల అభివృద్ధికి సుభాష్‌రెడ్డి సహకారం మరువలేనిది.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మూల రవీందర్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రస్థాయి క్రీడా పోటీల నిర్వహణకు అవసరమైన అన్ని వసతులు కల్పించడంలో తిమ్మయ్యగారి సుభాష్‌రెడ్డి అందించిన ఆర్థిక సహకారం, ప్రోత్సాహం మరువలేనివని అన్నారు. బీబీపేట పాఠశాలను రాష్ట్రస్థాయిలో గుర్తింపు పొందేలా తీర్చిదిద్దడంలో ఆయన పాత్ర ఎంతో కీలకమని కొనియాడారు. క్రీడాకారులు ఆత్మవిశ్వాసంతో, మానసిక ఉత్సాహంతో పోటీల్లో పాల్గొనాలని, శిక్షకుల సూచనలు, నియమ నిబంధనలు పాటిస్తూ తమ ప్రతిభను చాటుకోవాలని ఆకాంక్షించారు.

నేను పాఠశాలకు రుణపడి ఉన్నాను..!

ముఖ్య అతిథి తిమ్మయ్యగారి సుభాష్‌రెడ్డి మాట్లాడుతూ.. తాను నిర్మించిన పాఠశాల రాష్ట్రస్థాయిలో గుర్తింపు పొందడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. పాఠశాల అభివృద్ధికి తాను సహకరించడం తన బాధ్యతగా భావిస్తున్నానని, ఈ పాఠశాల తనకు గుర్తింపు తీసుకురావడంతో తానే పాఠశాలకు రుణపడి ఉన్నానని పేర్కొన్నారు. రాష్ట్రస్థాయిలో విద్యాభివృద్ధికి విస్తృతంగా సహకరించడంతో పాటు అత్యధికంగా విద్యాసంస్థలు, పాఠశాలలు నిర్మించాలన్నది తన లక్ష్యమని తెలిపారు. క్రీడాకారులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా తన దృష్టికి తీసుకువస్తే వారి క్రీడా నైపుణ్యాన్ని ప్రోత్సహించేందుకు, అవసరమైన సహాయ, సహకారాలు అందించేందుకు ముందుంటానని హామీ ఇచ్చారు.

మారుమూల ప్రాంతానికి రాష్ట్రస్థాయి గుర్తింపు..!

ఈ సందర్భంగా పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ.. మారుమూల ప్రాంతమైన బీబీపేటలో కార్పొరేట్ స్థాయి విద్యా వసతులు కల్పిస్తూ, ఇప్పుడు రాష్ట్రస్థాయి క్రీడా పోటీల నిర్వహణకు వేదికగా నిలవడం అభినందనీయమన్నారుబీబీపేట పాఠశాలకు రాష్ట్రస్థాయి గుర్తింపు తీసుకురావడంలో తిమ్మయ్యగారి సుభాష్‌రెడ్డి చేసిన కృషి ప్రశంసనీయమని కొనియాడారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు విద్యతో పాటు క్రీడల్లోనూ రాష్ట్రస్థాయిలో ప్రతిభ చాటుకునే అవకాశం కల్పించడం గొప్ప విషయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మూల రవీందర్ రెడ్డి, పాఠశాల నిర్మాణ దాత తిమ్మయ్యగారి సుభాష్ రెడ్డి, బీబీపేట గ్రామ సర్పంచ్ సాత్విక సాయినాథ్, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ శ్రవంతి, మండల ఎడ్యుకేషన్ ఆఫీసర్ అశోక్, సర్కిల్ ఇన్స్పెక్టర్ నరేష్, సబ్ ఇన్స్పెక్టర్ నవీన్ చంద్ర, ఎమ్మార్వో గంగసాగర్, ఎంపీడీవో గంగాధర్, వివిధ శాఖల





అధికారులు, ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, వివిధ గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచ్, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, ఉపాధ్యాయులు, క్రీడాకారిణులు తదితరులు పాల్గొన్నారు.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s SAI KRISHNA PUBLICATIONS, Owned by M/s SAI KRISHNA PUBLICATIONS, Printed at – Sree Seshasai Enterprises, Plot No.98/1, Co-operative Industrial Estate, IDA Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri District, Telangana. Published at H.No.3-5-182, Kotagally, Ushaprasad Multiplex back side, Nizambad District-503001, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2010/35558 Phone No. 9440231967

నూతన మహిళా సంఘ భవనానికి స్లాబ్

- గ్రామ సర్పంచ్ బండి ప్రవీణ్

రామారెడ్డి మండల కేంద్రంలోని మహిళా సమైక్య సంఘ భవనాన్ని నూతనంగా నిర్మించడంలో భాగంగా శుక్రవారం స్లాబ్ వేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గ్రామ సర్పంచ్ బండి ప్రవీణ్, ఉప సర్పంచ్ నవీన్, ఒగ్గు వెంకటస్వామి గ్రామపంచాయతీ సెక్రటరీ నరేష్, పాలకవర్గ సభ్యులు తదితరులు పాల్గొనడం జరిగింది.



బీబీపేట మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలి

- రైతుకు ఎకరాకు రూ.50 వేల పరిహారం

- కొరివి నర్సింలు ముదిరాజ్

బీబీపేట (నవంబర్ 13)(ప్రజా జ్యోతి



బీబీపేట మండలాన్ని కరువు మండలంగా ప్రకటించి, పంటలు నష్టపోయిన ప్రతి రైతుకు ఎకరాకు రూ.50 వేల చొప్పున నష్టపరిహారం అందించాలని రైతు కొరివి నర్సింలు ప్రభుత్వాన్ని కోరారు. వర్షాకాలంలో ఆశించిన స్థాయిలో వర్షాలు కురవకపోవడంతో పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయని, రైతుల పరిస్థితిని అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి తక్షణమే సహాయం అందించాలని విజ్ఞప్తి చేశారు.వర్షాభావ పరిస్థితుల కారణంగా రైతులు పంటలు సాగు చేయలేని పరిస్థితి నెలకొందని తెలిపారు. పంటలు వేయవద్దని ప్రభుత్వం సూచిస్తున్నప్పటికీ, గతంలో తీసుకున్న వ్యవసాయ రుణాలపై వడ్డీలు చెల్లించాల్సిన పరిస్థితి రైతులకు భారంగామారిందన్నారు. ఈ నేపథ్యంలో రైతుల రుణాలను పూర్తిగా మాఫీ చేయడంతో పాటు కొత్త రుణాలు అందించాలని కోరారు.పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం అండగా నిలవాలని, యాసంగి పంటల వరకు రైతుల రుణమాఫీని అమలు చేయాలని కొరివి నర్సింలు డిమాండ్ చేశారు. బ్యాంకుల నుంచి రుణాల చెల్లింపుల కోసం రైతులపై ఒత్తిడి పెరుగుతున్నందున ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి రైతులకు ఉపశమనం కల్పించాలన్నారు. అదేవిధంగా రైతు బంధు పథకం నిధులను విడుదల చేయడంతో పాటు రైతు బీమా పరిహారాన్ని రూ.10 లక్షలకు పెంచాలని కోరారు.వ్యవసాయం పై ఆధారపడి జీవిస్తున్న రైతులను అన్ని విధాలా ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు.ముఖ్యంగా పత్తి రైతులు వర్షాభావ పరిస్థితులతో తీవ్రంగా నష్టపోయారని, ప్రభుత్వం తక్షణమే స్పందించి వారికి ఆర్థిక భరోసా కల్పించాలని కోరారు.బీబీపేట మండలంలో పంటల పరిస్థితి పై సంబంధిత అధికారులు సమగ్రంగా సర్వే నిర్వహించి నష్టాన్ని అంచనా వేయాలని, కరువు పరిస్థితులను పరిగణనలోకి తీసుకుని మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని ప్రభుత్వాన్ని కోరారు. రైతుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు పత్రికలు సహకరించాలని, రైతుల గోడును ప్రజాప్రతినిధులు, అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని విజ్ఞప్తి చేశారు.“రైతును ఆదుకుంటేనే వ్యవసాయం నిలబడుతుంది. రైతుల కష్టాలను ప్రభుత్వం పరిగణనలోకి తీసుకుని వెంటనే రుణమాఫీ, పంట నష్టపరిహారం, రైతు బంధు, రైతు బీమా వంటి సహాయ చర్యలు చేపట్టాలి” అని కొరివి నర్సింలు కోరారు. ఈ మేరకు నవంబర్ 13న పత్రికా ప్రకటన విడుదల చేసి, బీబీపేట మండల రైతుల సమస్యలను ప్రభుత్వం స్పందించి సహకరించాలని కోరారు.

వరి కొనుగోలు కేంద్రాల పరిశీలన

- వ్యవసాయ విస్తరణ అధికారి రాకేష్ మినుకుల

కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 13 (ప్రజాజ్యోతి)

రామారెడ్డి మండల కేంద్రంలోని పిఎసిఎస్ కొనుగోలు కేంద్రాలలోఇస్సన్నపల్లి మరియు రామారెడ్డి గ్రామాల్లోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను వ్యవసాయ విస్తరణ అధికారి రాకేష్ మినుకుల పరిశీలించడం జరిగింది.ఈ సందర్భంగా రైతులకు ధాన్యం నాణ్యత ప్రమాణాల పై పలు సూచనలు చేయడం జరిగింది. రైతులు ధాన్యాన్ని బాగా ఆరబెట్టి తేమ శాతం 17 శాతానికి మించకుండా చూసుకోవాలని సూచించను.అదేవిధంగా ధాన్యాన్ని జల్లెడ పట్టి తాలు, మట్టి, రాళ్లు మరియు ఇతర వ్యర్థ పదార్థాలు లేకుండా శుభ్రపరిచి కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని తెలిపారు.ప్రభుత్వం నిర్దేశించిన నాణ్యత ప్రమాణాలను పాటించి రైతులు తమ ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని సూచించడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో కొనుగోలు కేంద్రాల ఇన్‌చార్జులు రాజు, శ్రీనివాస్ మరియు రైతులు గంగరాజు, రాజారాం, శంకరయ్య, రాజయ్య,భైరయ్య, తదితరులు పాల్గొన్నారు.



మద్దిగుంట గ్రామంలో ఇందిరమ్మ ఇల్లుకు మార్కౌట్

- సర్పంచ్ తాండ్ర మనిషా రామస్వామి

కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 13 (ప్రజాజ్యోతి)

రామారెడ్డి మండల కేంద్రంలోని మద్దికుంట గ్రామపంచాయతీ పరిధిలో గల ప్రభుత్వం కేటాయించిన ఇందిరమ్మ నూతన గృహాల కు శుక్రవారం గ్రామ సర్పంచ్ అధ్యక్షతన లబ్ధిదారులకు మార్కౌట్ చేయడం జరిగింది.బండ కింది మనవ రమేష్, మేడిపల్లి లావణ్య బాల్ సాయిలు ఈ రెండు ఇల్లులకు మర్కౌట్ చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో మద్దికుంట సర్పంచ్ మనీషా రామస్వామి, మరియు ఉప సర్పంచ్ ముత్యాలరాజు, వార్డ్ మెంబర్ దుంపల సుప్రియ, మరియు వడ్ల లింగమాచారి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు పెండేలా నరసారెడ్డి, దుంపల బాలరాజ్, గ్రామ పెద్దలు పాల్గొనడం జరిగింది.



బిల్లులు లేపడం తప్ప ప్రజా సంక్షేమం పట్టని కామారెడ్డి కౌన్సిల్

కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 13 (ప్రజాజ్యోతి)

కామారెడ్డి మున్సిపల్ సర్వసభ్య సమావేశంలో మొదట శానిటేజెషన్, విధి దీపాలు, చెత్త సేకరించే ఆటోల సమస్య పరిష్కారం చూపిన తర్వాతనే మిగతా ఎజెండా అంశాలు చర్చకు రావాలని బీజేపీ కౌన్సిలర్ లు పోడియం వద్ద బైఠాయించడం జరిగింది. ఈ సందర్భంగా బీజేపీ కౌన్సిలర్ లు మాట్లాడుతూ గత 9 నెలలుగా కొత్త పాలక వర్గం ఏర్పాటు అయిన తర్వాత ఇప్పటికీ శానిటైజేషన్ సమస్యకి పరిష్కారం చూపలేదని, చెత్త ఆటోల క్రమం తప్పకుండా రావడం లేదని, వీధి దీపాల నిర్వహణ అధ్వాన్నంగా ఉందని ఈ సమస్యలు గాలికి వదిలి బిల్లులు లేపేందుకు సర్వసభ్య సమావేశం పెట్టీ తీర్మానాలు చేద్దాం అని చూస్తున్నారని అన్నారు. హిందూ పండగలు బతుకమ్మ, దసరా , వినాయక చవితి ఏర్పాట్ల లో నిర్లక్యం వహించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజా ధనాన్ని ఒక్క రూపాయి కూడా దుర్వినియోగం కానివ్వం అని అన్నారు.



బ్యాంకులు, ఏటీఎంల భద్రతపై ప్రత్యేక దృష్టి

- భద్రతా ప్రమాణాలు పక్కాగా అమలు చేయాలి జిల్లా ఎస్పీ

కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 13 (ప్రజాజ్యోతి)

బ్యాంకులు, ఏటీఎం కేంద్రాల్లో నగదు, ఆభరణాల చోరీల నివారణకు బ్యాంకు అధికారులతో పోలీసుల ప్రత్యేక సమీక్ష.ప్రజల కష్టార్జిత సొమ్ముకు పటిష్టమైన భద్రత కల్పించడమే లక్ష్యం.

భద్రతా ఏర్పాట్లలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవు.

జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర ఆదేశాల మేరకు శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో వివిధ బ్యాంకుల మేనేజర్లు, ఉన్నతాధికారులతో బ్యాంకులు, ఏటీఎం కేంద్రాల భద్రతా ప్రమాణాలపై ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం అదనపు ఎస్పీ (అడ్మిన్) కే. నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో డీసీఆర్‌బీ డీఎస్పీ గట్టుమల్లు, డీసీఆర్‌బీ సీఐ మురళి, సైబర్ క్రైమ్ ఎస్సై నరేష్ నిర్వహించారు.ఈ సందర్భంగా బ్యాంకులు, ఏటీఎం కేంద్రాల్లో దొంగతనాలు, దోపిడీలు, సైబర్, ఆర్థిక నేరాలను అరికట్టేందుకు తీసుకోవాల్సిన భద్రతా చర్యలపై అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. ప్రజలు నమ్మకంతో బ్యాంకుల్లో దాచుకున్న కష్టార్జిత సొమ్ముకు పూర్తి రక్షణ కల్పించడమే ప్రధాన లక్ష్యమని తెలిపారు. సమావేశంలో ముఖ్యంగా సూచించిన భద్రతా చర్యలు ప్రతి బ్యాంకు శాఖ, ఏటీఎం కేంద్రంలో అత్యవసర సమయాల్లో అప్రమత్తం చేసే ఆధునిక అలారం వ్యవస్థను తప్పనిసరిగా ఏర్పాటు చేయాలి. నిరంతర నిఘా ఉండేలా శిక్షణ పొందిన సెక్యూరిటీ గార్డులను నియమించాలి.ఏటీఎంలలో నగదు చోరీకి ప్రయత్నించినప్పుడు నోట్లపై సిరా చల్లి వాటిని నిరుపయోగం చేసే ఇంక్ స్ప్రెడర్ పరికరాలను ఏర్పాటు చేయాలి.కొత్తగా బ్యాంకులు, ఏటీఎం కేంద్రాలను ఏర్పాటు చేసేటప్పుడు జనసంచారం ఉండే సురక్షిత ప్రాంతాలను ఎంపిక చేసుకోవాలి. రాత్రి వేళల్లో పరిసర ప్రాంతాలు స్పష్టంగా కనిపించేలా పటిష్టమైన లైటింగ్ వ్యవస్థ ఏర్పాటు చేయాలి.బ్యాంకులు, ఏటీఎంల లోపల, బయట హైరిజల్యూషన్ సీసీ కెమెరాలతో పాటు రహస్య కెమెరాలను ఏర్పాటు చేయాలి. కెమెరాలను ధ్వంసం చేసినప్పటికీ నేరస్థుల ఆనవాళ్లు గుర్తించేలా భద్రతా ఏర్పాట్లు ఉండాలి.బ్యాంకుల నుంచి ఏటీఎంలకు నగదు తరలించే వాహనాలకు తప్పనిసరిగా జీపీఎస్ ట్రాకింగ్ పరికరాలు ఏర్పాటు చేయాలి. నగదు రవాణా సమయంలో తగిన భద్రత, పర్యవేక్షణ ఉండేలా చర్యలు తీసుకోవాలి.బ్యాంకు సిబ్బంది విధుల పట్ల నిర్లక్ష్యం వహించకుండా ఖాతాదారుల సొమ్ము భద్రతకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలి.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ బ్యాంకులు, ఏటీఎంల భద్రత విషయంలో ఎలాంటి అలసత్వం వహించరాదని, సూచించిన భద్రతా ప్రమాణాలను తక్షణమే అమలు చేయాలని స్పష్టం చేశారు. ప్రజల కష్టార్జిత సొమ్ముకు రక్షణ కల్పించడంలో బ్యాంకు యాజమాన్యాలు పూర్తి బాధ్యతతో వ్యవహరించాలని సూచించారు. భద్రతా చర్యల అమలులో నిర్లక్ష్యం వహించినా, నిబంధనలు ఉల్లంఘించినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇట్టి కార్యక్రమంలో జిల్లాలోని అన్ని బ్యాంకు మేనేజర్లు మరియు ఇన్చార్జులు పాల్గొన్నారు.



అడవిలింగాల్ ప్రాథమిక పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవం

ఎల్లారెడ్డి, నవంబర్ -13(ప్రజా జ్యోతి)

బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రాథమిక పాఠశాల అడవి లింగాలలో బుధవారం విద్యార్థులే ఒకరోజు ఉపాధ్యాయులుగా మారి సహ విద్యార్థులకు పాఠ్యాంశాలను చక్కగా బోధించారు. ఉదయం ప్రార్థన నుండి సాయంత్రం వరకు విద్యార్థులు ఉపాధ్యాయ పాత్రను పోషించారు.సాయంత్రం ఆటలతో ఆహ్లాదాన్ని ఆస్వాదించి, జాతీయ గీతం జనగణమనతో పాఠశాల దినాన్ని ముగించారు. ఒకరోజు ఉపాధ్యాయులుగా తమ కర్తవ్యాన్ని నిర్వహించిన ఐదవ తరగతి విద్యార్థులు అక్షిత, లావణ్య, రిచిత, సుదీక్ష, ప్రత్యూష, సింధు, భరత్, సంగమేశ్వర్, సంజయ్, అఖిల్‌లను ఉపాధ్యాయులు అభినందించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు అరుణ్ కుమార్, ఉపాధ్యాయులు కనిరాం, ప్రవీణ్, శ్రీలత, లావణ్య, వీవీ కల్పన, వంట కమలమ్మ, స్కావెంజర్ లచ్చమ్మ తదితరులు పాల్గొన్నారు.



దేవునిపల్లి పోలీస్ స్టేషన్ తనిఖీ

- కామారెడ్డి డీఎస్పీ మధుసూదన్

కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 13 (ప్రజాజ్యోతి)

కామారెడ్డి డీఎస్పీ మధుసూదన్ వార్షిక తనిఖీలలో భాగంగా దేవునిపల్లి పోలీస్ స్టేషన్‌ను సందర్శించి తనిఖీ నిర్వహించారు.ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌లోని వివిధ రికార్డులను పరిశీలించి, నమోదైన కేసుల దర్యాప్తు పురోగతిని సమీక్షించారు. ప్రతి కేసులో సమగ్రంగా, నిష్పక్షపాతంగా దర్యాప్తు నిర్వహించి, పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించాలని ఎస్ఐ రంజిత్‌కు సూచించారు.అలాగే నేరాలు జరిగే అవకాశం ఎక్కువగా ఉన్న ప్రాంతాలను గుర్తించి, ఆయా ప్రాంతాల్లో రాత్రి గస్తీని పటిష్టం చేయాలని, నేరాల నివారణకు ముందస్తు చర్యలు చేపట్టాలని పోలీస్ సిబ్బందికి ఆదేశించారు.ఈ కార్యక్రమంలో కామారెడ్డి రూరల్ సీఐ శ్రీధర్ గౌడ్, ఎస్ఐ రంజిత్, ఎస్ఐ బాల్ రెడ్డి మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



క్రీడలు మానసిక ఉల్లాసానికి ద్రోహదాపడతాయి

కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 13 (ప్రజాజ్యోతి)

క్రీడలతో విద్యార్థుల్లో క్రమశిక్షణ, పట్టుదల, నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయి70వ రాష్ట్రస్థాయి హాకీ పోటీలను ఘనంగా ప్రారంభించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ కామారెడ్డి జిల్లా బీబీపేటలోని తిమ్మయ్య సుశీల నారాయణరెడ్డి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో 70వ రాష్ట్రస్థాయి హాకీ పోటీలు శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ ముఖ్య అతిథిగా హాజరై పోటీలను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ క్రీడాకారులతో మమేకమై పోటీల నిర్వహణ, పాల్గొంటున్న జట్ల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పది జిల్లాల నుంచి పాల్గొన్న క్రీడాకారులతో మాట్లాడి వారిని ప్రోత్సహించారు. క్రీడా మైదానంలో క్రీడాకారుల కోసం ఏర్పాటు చేసిన వసతి సౌకర్యాలను పరిశీలించి, విద్యార్థులను వాటి వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ మాట్లాడుతూ, విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ ఆసక్తి కనబరచాలని సూచించారు. క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు మానసిక వికాసానికి, క్రమశిక్షణ, పట్టుదల, జట్టుగా పనిచేసే తత్వం, నాయకత్వ లక్షణాల పెంపునకు దోహదపడతాయని తెలిపారు. గెలుపోటములను సమానంగా స్వీకరిస్తూ క్రీడాస్ఫూర్తితో పోటీల్లో పాల్గొనాలని అన్నారు. రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనే అవకాశం లభించడం గొప్ప విషయమని, ప్రతి క్రీడాకారుడు తన ప్రతిభను ప్రదర్శించి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. పోటీలను విజయవంతంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి మల్లికార్జున్, ఉపాధ్యాయులు, క్రీడా నిర్వాహకులు, వివిధ జిల్లాల నుంచి వచ్చిన క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

